ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 3

ప్రకాశం
జిల్లా వార్తలు

శుక్రవారం 13, జూన్ 2025



ఒంగోలులో

వెల్లువెత్తిన ఉత్సాహం

జిల్లా అంతటా ప్రభుత్వ విజయోత్సవాలు

- పలుచోట్ల కేక్ కటింగ్‌లు... భారీ ర్యాలీలు
- సింగరాయకొండలో మంత్రి స్వామి...
- ఇతరచోట్ల కీలక ప్రజాప్రతినిధుల హాజరు
- ఉత్సాహంగా పాల్గొన్న కూటమి శ్రేణులు

జిల్లావ్యాప్తంగా గురువారం టీడీపీ, కూటమి భాగస్వామ్య పార్టీలు విజయోత్సవాలు నిర్వహించాయి. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. సింగరాయకొండలో కేక్ కటింగ్, పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ ర్యాలీలో మంత్రి డాక్టర్ స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నేతృత్వంలో నెల్లూరు బస్టాండు సెంటర్ నుంచి అద్దంకి బస్టాండులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు జరిగిన ప్రదర్శనలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసరావు, జనసేన నేత కంది రవిశంకర్ పాల్గొన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మద్దిపాడులో, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పట్టణంలోని తన కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శంకరాపురం నుంచి ముండ్లమూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పట్టణంలో కేక్‌కట్ చేయగా, మార్కాపురంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో మోటార్‌సైకిల్ ర్యాలీ జరిగింది.

- ఒంగోలు (ఆంధ్రజ్యోతి)



సింగరాయకొండలో



మార్కాపురంలో



కనిగిరిలో

ఆనందమానందమాయే..

విద్యార్థులకు వరంగా తల్లికి వందనం

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. గత ఎన్నికల ముందు అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారు. తల్లుల బ్యాంకు ఖాతాలకు నగదును జమ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పాఠశాల నిర్వహణ, అభివృద్ధికి రూ.2వేలు మినహాయించి రూ.13వేలు జమ చేస్తున్నారు. యూడైస్ ఆధారంగా జిల్లావ్యాప్తంగా, 2,65,559 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతోంది. వీరికి సంబంధించి మొత్తం 1,68,063 తల్లుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారు. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ విద్యార్థులందరికీ ఈ పథకం ద్వారా భారీగా లబ్ధి చేకూరనుంది.

- కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ..
- జిల్లావ్యాప్తంగా 2.65 లక్షల మంది అర్హులు
- 1.68 లక్షల మంది తల్లుల ఖాతాలకు నగదు జమ చేస్తున్న ప్రభుత్వం
- సూపర్ సిక్స్‌లో మరో పథకం అమలుకు శ్రీకారం

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వంలో ఒకరికి మాత్రమే అమ్మఒడి లబ్ధి ఇవ్వగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. దానిని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఉన్నత సమీక్ష చేసి సంబంధిత అధికారులను ఆదేశించారు. తదనుగుణంగా తల్లికి వందనం అమలు చేస్తూ ప్రభుత్వం జీవోను కూడా జారీ చేసింది. గత ఏడాది యూడైస్ ఆధారంగా ప్రస్తుతం ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఏదైనా కారణాలతో అర్హత ఉండి పథకం కింద నగదు జమ కాకపోతే అందుకు సంబంధించి మరలా దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నారు.



ప్రతి విద్యార్థికీ లబ్ధి

ఒక్కొక్క విద్యార్థికి రూ.15వేలు చొప్పున జమ చేయనుండగా అందులో రూ.2వేలను కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉండే బ్యాంకు ఖాతాలకు మళ్లించనున్నారు. ఆ నిధుల ద్వారా పాఠశాలల నిర్వహణ, అభివృద్ధి, పారిశుధ్యం కోసం వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. సూపర్‌సిక్స్ అమలులో భాగంగా చంద్రబాబు ప్రభుత్వం పింఛన్ల పెంపు, అన్నా క్యాంటిన్లు, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలను అమలు చేస్తుండగా తాజాగా తల్లికివందనం పథకానికి శ్రీకారం చుట్టింది.

అర్హులైతే అభ్యంతరాల స్వీకరణ

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ తల్లికి వందనం అందే విధంగా చర్యలు తీసుకున్నారు. అందుకు సంబంధించిన విధి విధానాలను కూడా ప్రభుత్వం రూపొందించింది. ఆయా కార్పొరేషన్ల ద్వారా తల్లుల ఖాతాల్లో జమ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇప్పటికే అర్హుల జాబితాను సిద్ధం చేశారు. అర్హత ఉండి ఆ జాబితాలో లేనివారు గురువారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. వాటిని ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు పరిశీలిస్తారు. 30న సప్లిమెంటరీ జాబితాను ప్రకటించి వచ్చేనెల 5న వారికి తల్లికి వందనం నగదును తల్లుల ఖాతాలో జమ చేస్తారు. ఇలా ప్రభుత్వం షెడ్యూల్ కూడా ప్రకటించింది.



ఒంగోలులో విద్యార్థులకు సన్న బియ్యంతో వండిన భోజనాన్ని వడ్డిస్తున్న జేసీ గోపాలకృష్ణ

బడిగంట మోగింది

- జిల్లావ్యాప్తంగా పాఠశాలల పునఃప్రారంభం
- విద్యార్థులకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం
- ఒంగోలులో ప్రారంభించిన జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు గురువారం పునఃప్రారంభమయ్యాయి. విద్యార్థుల రాకతో బడులు కళకళలాడాయి. జిల్లాలోని అధిక పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, షూలు, ఇతర కిట్లను ఉచితంగా అందించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి బియ్యంతో భోజనాలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.

విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన సన్నబియ్యంతో విద్యార్థులకు భోజనాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన హామీ మేరకు పాఠశాలల పునఃప్రారంభం రోజు నుంచే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఒంగోలులోని డీఆర్ఆర్ఎం మునిసిపల్ పాఠశాలలో గురువారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ స్వయంగా పలు శాఖల అధికారులతో కలిసి భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జేసీ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో బలవర్ధకమైన సన్న బియ్యం(ఫైన్ క్వాలిటీ ఫోర్టిఫైడ్ రైస్)ను పాఠశాలలకు, వసతిగృహాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను కూడా జేసీ అందజేశారు. కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ వరలక్ష్మీ, జిల్లా పౌరసరఫరాల అధికారి పద్మశ్రీ, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వరప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమశాఖ అధికారి వరలక్ష్మీ, ఒంగోలు మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు. ఇలా జిల్లావ్యాప్తంగా సన్నబియ్యంతో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనాలను వడ్డించారు.

కొత్త పింఛన్ల పంపిణీ వాయిదా

- భర్త చనిపోతే భార్యలకు ఇచ్చేందుకు 3,499 మంజూరు
- కొత్త తేదీని ప్రకటించని ప్రభుత్వం



ఒంగోలు నగరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): జిల్లాకు ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంజూరుచేసిన 3,499 కొత్త పింఛన్ల పంపిణీ వాయిదా పడింది. ఈ నెల మొదటి వారంలోనే వాటిని పంపిణీ చేయాల్సి ఉంది. అయితే ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తున్న రోజు ఈనెల 12న కొత్తగా మంజూరైనవి పంపిణీ చేయాలని ముందుగా నిర్ణయించింది. గత ప్రభుత్వం పింఛన్ తీసుకుంటున్న భర్త చనిపోతే ఆ పింఛన్‌ను భార్యకు మంజూరు చేసేందుకు నెలల సమయం తీసుకునేది. ఏళ్లు గడుస్తున్నా ఆ కుటుంబంలోని భార్యకు లేదా ఇతర అర్హులైన బంధువులకు పింఛన్ మంజూరు కావాలంటే ఏళ్ల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ పొందుతున్న భర్త చనిపోతే ఆ మరుసటి నెల రోజు నుంచే భార్యకు పింఛన్ అందజేస్తున్నారు. 2023వ సంవత్సరం డిసెంబర్ ఒకటో తేదీ నుంచి భర్త చనిపోయిన వారికి కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇప్పుడు పింఛన్లను మంజూరుచేసింది. 3499 మందికి కొత్తగా ఈ మాసం నుంచి పింఛన్లను మంజూరుచేశారు. వీరికి నెలకు రూ.4వేల వంతున రూ.1.40 కోట్లు ప్రతినెలా ప్రభుత్వంపై అదనపు భారం పడనుంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 89,788 మంది వితంతువులకు ఈ నెలలో ప్రభుత్వం పింఛన్లను మంజూరు చేసింది. ఈ నెలలో పంపిణీ చేయాల్సిన పింఛన్లు 12వ తేదీన ఇస్తున్నట్లు చెప్పినా అనివార్య కారణాలతో వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఈ నెలలోనే లబ్ధిదారులకు అందజేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

ఐరన్ ఓర్‌కు ఓకే!

జిల్లాకు మరో శుభావార్త. ఐరన్ ఓర్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ఒంగోలు సమీపంలో మర్లపాడు, ప్రాంతంలో కర్మాగారం ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఈనెల 10న ఏపీఎండీసీతో జిందాల్ సౌత్ వెస్ట్ సంస్థ ఒప్పందం చేసుకుంది. దీంతో ఎంతో మందికి ఉపాధి అవకాశాలతోపాటు పారిశ్రామికాభివృద్ధికి బాటలు పడినట్లవుతుంది.

- ఒంగోలు ప్రాంతంలో ఇనుపశుద్ధి ఫ్యాక్టరీ
- 1,307.26 ఎకరాలు కేటాయింపు
- ఏపీఎండీసీతో జిందాల్ ఒప్పందం

ఒంగోలు క్రైం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : టంగుటూరు మండలం కొణిజేడు, మర్లపాడు మధ్యలో లోగ్రేడ్ ఇనుప ఖనిజం ఉందని గుర్తించిన మైనింగ్ శాఖ 1,307.26 ఎకరాల భూమిని గతంలో ఏపీఎండీసీకి అప్పగించింది. ఇనుక ఖనిజం వెలికితీత పనులు ప్రారంభం కాగా కొన్ని అవాంతరాలు రావడంతో తవ్వకాలు నిలిపివేశారు. అయితే ప్రస్తుతం అక్కడే ఐరన్ ఓర్ కర్మాగారం ఏర్పాటు చేయాలని జిందాల్ సంస్థతో ఏపీఎండీసీ ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో స్థానికులకు ఉపాధి కల్పనతోపాటుగా, ప్రభుత్వానికి ఏటా రూ.300కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. లోగ్రేడ్ ఖనిజం అయినప్పటికి 30శాతం ఐరన్ ఉన్నట్లు గుర్తించారు. అక్కడ ఇనుప శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేసి గ్రేడ్ పెంచి ఇనుప ముద్దలుగా మారుస్తారు. తరవాత వాటిని స్టీల్ ప్లాంట్‌లో వినియోగించుకునే విధంగా తయారు చేస్తారు. ఈ మేరకు జిందాల్ సంస్థ త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిసింది.

65.85 మిలియన్ టన్నుల ఖనిజం ఉన్నట్లు అంచనా

ఒప్పందం ప్రకారం ఇనుము శుద్ధి చేసేందుకు టెండర్లు దక్కించుకున్న జిందాల్ సంస్థ ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ప్రకారం ఏపీఎండీసీకి ధర చెల్లించి ఇనుప ఖనిజాన్ని కొనుగోలు చేస్తుంది. మర్లపాడు సమీపంలో ఏర్పాటు చేసే కర్మాగారంలో శుద్ధి చేసి ఐరన్ ఓర్‌ను అప్‌గ్రేడ్ చేసిన తర్వాత మార్కెట్ ధర ప్రకారం 89శాతం జిందాల్‌కు, 11శాతం ఏపీఎండీసీకి వచ్చేవిధంగా అంగీకారం కుదిరింది. ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ, ఖనిజం తవ్వడం తదితర ఖర్చులన్నీ జిందాల్ భరిస్తుంది. మర్లపాడు-కొణిజేడు కొండల్లో 65.85 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం ఉన్నట్లు అంచనా వేశారు.



ప్రశాంతంగా ఎస్జీటీల

బదిలీల కౌన్సెలింగ్

- 600 మందికి ప్రక్రియ పూర్తి
- మరో రెండ్రోజులు కార్యక్రమం

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయల బదిలీల కౌన్సెలింగ్ ప్రశాంతగా జరిగింది. స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశపు హాలులో గురువారం ఉదయం ప్రక్రియ ప్రారంభమైంది. బుధవారం 600 మంది ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించగా గురువారం వరుస సంఖ్య 601 నుంచి 1300 వరకు పిలిచారు. జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్ నేతృత్వంలో గుంటూరు విద్యా ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఎస్జీటీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాశాఖాధికారులతో పాటు ఆయా ఉపాధ్యాయ సంఘాలు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా పరిషత్ సమావేశపు హాలు ముందు టెంట్లు వేయడంతో పాటు మంచినీటిని కూడా ఏర్పాటు చేశారు. బదిలీల కౌన్సెలింగ్‌ను మాన్యువల్‌గా నిర్వహిస్తున్నా కంప్యూటర్ స్కీన్ ద్వారా ఖాళీల వివరాలను ప్రకటించారు. తద్వారా బదిలీలు కోరుకునే ఉపాధ్యాయులు వారు పెట్టుకున్న ఆప్షన్ల ప్రకారం ప్రక్రియను విద్యాశాఖాధికారులు చేపట్టారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కౌన్సెలింగ్ రెండో రోజు ముగియడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఎస్జీటీల బదిలీలు శుక్ర, శనివారాలు కూడా జరగనున్నాయి. తప్పనిసరిగా 2,200 మంది బదిలీలు కావాల్సి ఉండటంతో ఈ రెండు రోజుల పాటు ప్రక్రియ జరగనుంది. అందుకు సంబంధించి విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు కూడా చేశారు.

అంగరంగ వైభవం.. నరసింహుడి బ్రహ్మోత్సవం

- ఘనంగా పాతసింగరాయకొండలో వసంతోత్సవం
- స్వామిని దర్శించుకున్న అధిక సంఖ్యలో భక్తులు

5



పి.గుడిపాడులో విద్యార్థినికి పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్



చీమకుర్తిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మద్దిపూడిలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

అభివృద్ధి పథమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే దామచర్ల
- ఒంగోలులో కూటమి శ్రేణుల భారీ విజయోత్సవ ర్యాలీ
- ఏడాది పాలనపై అంబరాన్నంటిన సంబరాలు
- హాజరైన ఎంపీ మాగుంట, టూరిజం బోర్డు చైర్మన్ నూకసాని, పీడీసీసీబీ చైర్మన్ సీతారామయ్య



ఒంగోలులో ర్యాలీ నిర్వహిస్తున్న కూటమి శ్రేణులు, కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట

ఒంగోలు కార్పొరేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, ప్రజల ఆశీస్సులతో ఏడాది పాలన పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పాలన ఈనెల 12వ తేదీకి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ఒంగోలులో భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక నెల్లూరు బస్టాండ్ నుంచి అద్దంకి బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు జరిగిన ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ గత ఐదేళ్ళు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. రూ.10లక్షల కోట్లు అప్పులుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారని, సైకో ప్రభుత్వం ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తూ కక్ష సాధింపులతోనే పాలన చేసిందని మండిపడ్డారు. తాజాగా రాజధాని అమరావతి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజే పింఛన్లు పెంచారని, అలాగే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించనున్నట్లు చెప్పారు. అలాగే ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందిస్తున్నామని, తాజాగా తల్లికివందనం, రైతు భరోసా ప్రారంభించారని ఆయన చెప్పారు. ఏడాది పాలనలోనే ప్రజల మనసును గెలుచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో రూ.124 కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, మరో రూ.900 కోట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వివరించారు. తనపై నమ్మకముంచి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు దామచర్ల తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు, ఇంఛన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అనంతరం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి చేస్తున్నారన్నారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్‌షాను కలిసి తగిన నిధుల కోసం విన్నవించినట్లు చెప్పారు. టూరిజం బోర్డు రాష్ట్ర చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్ అధోగతి పాలన చేశారని ధ్వజమెత్తారు. పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ సీతారామయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే దామచర్ల చొరవతో ఒంగోలు రూపురేఖలు మారుతున్నాయని, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కంది రవిశంకర్, టీడీపీ నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, కపిల్‌బాషా, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు చేశారు.

టీడీపీ అంటేనే సంక్షేమం : ఎమ్మెల్యే బీఎన్

సంతనూతలపాడు: టీడీపీ అంటేనే ప్రజా సంక్షేమానికి మారు పేరని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మైనంపాడులో రూ.40లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, పి.గుడిపాడులో రూ.30లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణ విద్యార్థిమిత్ర కిట్లను అందజేశారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి సన్న బియ్యాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో డి.సురేష్‌బాబు, ఎంఈవో వెంకారెడ్డి, ఏఈ కృష్ణమోహన్, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, ఆళ్ల సుబ్బారావు, బొడ్డపాటి చంద్రశేఖర్, మాదాల రాంబాబు, ఆళ్ల అంజనేయులు, నల్లూరి నారాయణరావు, బీజేపీ నాయకులు బి.కళ్యాణరెడ్డి, జనసేన నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు. టీడీపీ మండలాధ్యక్షుడు మద్దినేనిహరిబాబు అధ్యక్షతన సంతనూతలపాడులో శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

మద్దిపాడులో..

మద్దిపాడు: ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మద్దిపాడు ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరిగిన ఏడాది పాలన సభలో ఆయన మాట్లాడుతూ పింఛను రూ.4వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబునాయుడిదని చెప్పారు. సబ్‌ప్లాన్ నిధులతో ఎస్సీ కాలనీలో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, మండవ రంగారావు, శుద్ధపల్లి అనిల్, శుద్ధపల్లి నరసింహారావు, గట్టినేని అయ్యన్న, నల్లూరి నరసింహారావు, రాజా కిషోర్, మండవ వెంకటస్వామి, దాసరి రమేష్, గోరంట్ల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా చీమకుర్తిలో పట్టణంలో విజయోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, గొట్టిపాటి రాఘవరావు, కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం, పాలడుగు నారాయణ, కందిమళ్ల గంగాధరరావు, ఉన్నం సుబ్బారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, రావిపాటి శ్రీనివాసరావు, పుట్టా బ్రహ్మయ్య, అవనిగడ్డ శేషారావు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడులో..

నాగులుప్పలపాడు: కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది గడచిన సందర్భంగా నాగులుప్పలపాడులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్‌కుమార్ కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మారెళ్ల వెంకటశేషయ్య, ఇంటూరి శ్రీనివాసరావు, ఢాకా శ్రీనివాసరెడ్డి, ఉన్నం వెంకట్రావు, మున్నంగి పున్నా రెడ్డి, నార్నె శరత్, మెట్టు సుబ్బయ్యనాయుడు, స్వర్ణ కిషోర్, ఈదర వెంకటకృష్ణారావు పాల్గొన్నారు.

మద్దిపూడిలో..

మద్దిపూడి: కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ముందుగా బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేశారు. శింగరాయకొండలో జరిగే విజయోత్సవ ర్యాలీకి పెద్దఎత్తున తరలి వెళ్లారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, రేగుల వీర నారాయణ, తుళ్లూరి నరసింహారావు, యోగిరెడ్డి, పుల్లారెడ్డి, పొదిలి శ్రీనివాసులు, బాలనరసయ్య పాల్గొన్నారు.

కామేపల్లిలో..

జరుగుమల్లి మండలం కామేపల్లిలోని టీడీపీ కార్యాలయంలో ఆపార్టీ నాయకుడు ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సంబరాలు నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో గ్రామంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏడాది పూర్తి.. కొనసాగాలి స్ఫూర్తి

- మంత్రి డాక్టర్ స్వామి

కొండపి, జూన్12 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం పూర్తయిన సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం సంబరాలు నిర్వహించారు. గ్రామగ్రామాన మంచి ప్రభుత్వానికి ఏడాది పూర్తి అంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడుపాలెం గ్రామంలోని తన కార్యాలయంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో కొండపి ఏఎంసీ మాజీ చైర్మన్ గొరైపాటి రామయ్యచౌదరి, మండల నాయకులు బత్తుల నారాయణస్వామి, దామా మురళి, గుండపనేని రామ్మూర్తినాయుడు, చింతల వెంకటరావు, పొన్నలూరు మండల నాయకులు అనుమోలు సుధాకర్, కొండ్రగుంట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసు బేరర్లను బదిలీ చేయడం తగదు

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయశాఖలో పనిచేస్తున్న ఆల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘంలో పనిచేస్తున్న ఆఫీసు బేరర్లను దూర ప్రాంతాలకు బదిలీ చేయడాన్ని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. అన్ని శాఖల్లో సంఘం బేరర్లకు బదిలీల్లో ప్రాధాన్యత ఇవ్వగా, వ్యవసాయశాఖలో మాత్రం అందుకు భిన్నంగా బదిలీలు చేశారని ఆరోపించారు. ఒంగోలులో పనిచేస్తున్న ఆఫీస్ బేరర్‌ను గిద్దలూరుకు, మార్కాపురంలో పనిచేస్తున్న మరో ఉద్యోగికి ఒంగోలుకు ఇలా పలువురిని బదిలీ చేశారన్నారు. ఒంగోలు సమీపంలో ఉన్న వ్యవసాయశాఖ కార్యాలయాలలకు బదిలీ చేయాలని కోరినా అవేమి పట్టించుకోకుండా దూరప్రాంతాలకు పంపడం తగదని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని దగ్గర ప్రాంతాలకు బదిలీలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

నేడు వైసీపీ ఆధ్వర్యంలో నిరసన

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం ఒంగోలులో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని వైసీపీ యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడు పల్నాటి రవీందర్‌రెడ్డి కోరారు. గురువారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక అంబేడ్కర్ భవన్ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించే ర్యాలీలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, కాదర్, దేవా, వేముల శ్రీకాంత్, ముల్లంగి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల రవాణాపై సమాచారం ఇవ్వాలి

ఒంగోలు కార్పొరేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సులు, బస్టాండ్ ఆవరణంలో గంజాయి, ఇతర మత్తుపదార్థాలు, మాదక ద్రవ్యాలు రవాణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిండాలని డిపో మేనేజరు డి.శ్రీనివాసులు తెలిపారు. గురువారం స్థానిక ఆర్టీసీ ఆవరణంలో డ్రైవర్లు, కండక్టర్లు, హమాలీలు, ఇతర ప్రయాణికులకు మత్తు పదార్థాలపై అవగాహ కలిగించారు. మాదకద్రవ్యాల రవాణా, సేవించడం, గుర్తిస్తే 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని డీఎం పేర్కొన్నారు.

నేడు శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

మద్దిపాడు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మద్దిపాడులోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ప్రధాన అర్చకులు వెంకటరమణ దీక్షితులు గురువారం తెలిపారు. ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం స్వామివారి రథోత్సవం, అన్నదానం జరుగుతుందన్నారు. అలాగే నందిపాడు గంగా పార్వతి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి కళ్యాణం కూడా శుక్రవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వంకాయలపాటి వీరయ్య పంతులు కుటుంబీకులు ఉభయ దాతలుగా వ్యవహరించనున్నారు. భకులుఉ పెద్దసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

మద్దిపాడు ఏవోగా స్వర్ణలత



సర్ణలతను సత్కరిస్తున్న సిబ్బంది

మద్దిపాడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మద్దిపాడులో మండల వ్యవసాయ అధికారిగా స్వర్ణలత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు ఆమెను కలిసి బొకేలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఏవో మాట్లాడుతూ ఈ నెల 17వ తేదీ మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సచివాలయాల వారీగా వీఏఏలను పరిచయం చేసుకొని మండలంలోని పంటల స్థితిగతులను ఆమె అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ'కు ఈకేవైసీ తప్పనిసరి

సంతనూతలపాడు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పథకం రైతులకు వర్తించాలంటే ఈకేవైసీ తప్పనిసరని ఏవో పావని తెలిపారు. గురువారం పేర్నమిట్టలో రైతులకు బయోమెట్రిక్ ద్వారా వ్యవసాయసహాయకులు చేయిస్తున్న ఈకేవైసీని ఆమె పరిశీలించారు. అలాగే గ్రామంలో సేకరించిన మట్టినమూనాలను ఒంగోలు ల్యాబ్‌కు పంపినట్లు ఆమె తెలిపారు.

హెల్త్ ఎడ్యుకేటర్ల సమస్యలను పరిష్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పనిచేస్తున్న ఆరోగ్య విద్యా బోధకులు(హెల్త్ ఎడ్యుకేటర్స్) సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘ నాయకులు కోరారు. గురువారం ఒంగోలులో డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలను డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం వైద్యఆరోగ్యశాఖ పరిపానాలన అధికారి గీతాంజలి, సూపరిటెండెంట్ రాజేష్, మాస్ మీడియా అధికారి డి.శ్రీనివాసులును కలిశారు. కార్యక్రమంలో ఆరోగ్య విద్యాబోధకులు జీ.వరప్రసాద్, టి.సుమతి, కేపీ.రాజు, విజయభాస్కర్, కె.శ్రీదేవి, ఎ.శారద పాల్గొన్నారు.

MUNICIPALITY, DARSI

E-Procurement Tender Notice

S. No.	Tender Notice No.	Name of the Work	Estimate Amount (Rs.in Lakhs)
1	Works/2025/June/1 to Works/2025/June/4	Darsi Municipality-General Funds-Different Type of Developmental Works at Darsi Municipality	68,11,628.00

Download Start Date & Time : 12/06/2025 11.00 AM
Download End Date & Time : 26/06/2025 04.00 PM
Receipts Bids end Date & Time : 26/06/2025 04.30 PM
PQ Stage Opening Date & Time : 26/06/2025 04.30 PM
For further details visit "www.eprocurement.gov.in
Contact Phone No: 6303620939, 9866182482

Commissioner (FAC),
Darsi Municipality

నవోదయ విద్యాలయం అభివృద్ధికి చర్యలు : మాగుంట



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కార్పొరేషన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ విద్యాలయ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఒంగోలులోని జవహర్ నవోదయ విద్యాలయంలో రూ.79లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన తాగునీటి పైపులైన్‌ను ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాగుంట మాట్లాడుతూ నవోదయలో దీర్ఘకాలికంగా నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసినట్లు చెప్పారు. ఎనిమిది నెలల క్రితం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి నేరుగా పైపులైను వేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన ఈ పథకం పనులను యుద్ధ ప్రాతిపదికన చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ సురేష్, ప్రిన్సిపాల్ శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువల పరిశీలన

నాగులుప్పలపాడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పోతవరం గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువలను సెంట్రల్ వాటర్ కమిషన్ చీఫ్ నోడల్ అధికారి గణేష్‌కుమార్, ప్రాజెక్టు ఎస్ఈ నాగమురళీమోహన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు జె.జయంతిబాబు వారిని కలిసి సమస్యలను వారికి వివరించారు. గుండ్లకమ్మ కాలువలు పూడిక, చిల్లచెట్లతో నిండిపోయి చివరి భూములకు నీరందని పరిస్థితి నెలకొందన్నారు. సిమెంట్ రివిట్‌మెంట్ చేపట్టి లైనింగ్‌లు ఏర్పాటు చేస్తేనే నీరు చివరి ఆయకట్టుకు అందుతుందని చెప్పారు. ప్రాజెక్టు పరిధిలోని భూములకు పూర్తి స్థాయిలో నీరు అందాలంటే 5 టీఎంలు విడుదల చేయాలని, ఒంగోలుకు తాగునీరుగా 1.5 టీఎంసీలు తరలిస్తున్నారని, దీంతో ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగు నీటికి ఇబ్బందులు వస్తున్నట్లు నోడల్ అధికారి దృష్టికి తీసుకుపోయారు. దాంతో స్పందించిన గణేష్‌కుమార్ గుండ్లకమ్మ కాలువల్లో పూడిక తీత పనులను వచ్చే వారంలో ప్రారంభించాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. నీటి విడుదల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఈఈ శ్రీహరి, డీఈ కరిముల్లా, రైతులు చిరుకూరి వెంకట్రావు, మారెళ్ల అనిల్, రాయపాటి మల్లేశ్వరావు, నార్నె చెంచయ్య, తుమ్మల రామారావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పాద్ర రోడ్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **జూన్ 23, 2025**న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / ఇ-వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అనంతపూర్ - బళ్లారి రోడ్	
460462000235	[illegible]
శాఖ పేరు: అనపర్తి	
067762014443	సబ్బెళ్ల ధర్మారెడ్డి
067762015876	[illegible]
శాఖ పేరు: బెండపూడి	
307162001777	ఏనుగుపల్లి మరియమ్మ
శాఖ పేరు: బొమ్మయ్యగారి పల్లె	
284462000477	ఆర్ వెంకటరమణారెడ్డి
శాఖ పేరు: కడప	
067462014218	నారాయణ రెడ్డి అంద్నూరు
శాఖ పేరు: దర్శి	
782962000255	నామతోటి ప్రసన్న
782962000353	వీరంరెడ్డి మల్లికార్జునరెడ్డి
శాఖ పేరు: డోన్	
794962000134	మాదిగ రాజశేఖర్
794962000335	రాగిమను కమలాకర్
శాఖ పేరు: గుడివాడ	
061162006905	చిట్టూరి పాములరావ్
శాఖ పేరు: గుంటూరు	
630762031468	ఉప్పు అరుణ కుమారి
శాఖ పేరు: గుంటూరు - కొత్తపేట	
664962602496	పవన్ కళ్యాణ్ రాగిడి
శాఖ పేరు: ఐ.ఎస్. జగన్నాథపురం	
286662000248	సుంకర అప్పన్న
శాఖ పేరు: [illegible]	
307462000455	[illegible]
307462001253	బీరవల్లి వెంకటరెడ్డి
307462001224	బొక్కల చిన్న అంజమ్మ
శాఖ పేరు: కదిరి	
395462003510	పటాన్ గఫూర్ ఖాన్
395462004242	బి చిన్న బాబునాయక్
శాఖ పేరు: కాకినాడ - సర్పవరం	
247762001905	పైడి రమేష్ కుమార్
శాఖ పేరు: కనిగిరి	
069862016912	ముంగర ఎర్ర నాగయ్య
శాఖ పేరు: కరివెన	
752462000986	బమల రామకృష్ణ
శాఖ పేరు: కొవ్వూరు	
377962002576	తాళ్ళూరు కాంతమ్మ
శాఖ పేరు: కర్నూలు - సి క్యాంప్	
756762002010	బింగిదొడ్డి రమేష్
శాఖ పేరు: మాచర్ల, ఆంధ్రప్రదేశ్	
377062003538	కట్టమూడి అశోక్
శాఖ పేరు: మదనపల్లె	
067362036480	కె గౌతం రెడ్డి

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
307562000730	[illegible]
శాఖ పేరు: [illegible]	
788962000112	రాజశేఖర్ జక్కం
శాఖ పేరు: నాయుడుపేట	
069462012198	మొండెం చెంచు సాయి
069462012200	[illegible]
069462012204	అందాలమాల విజయమ్మ
శాఖ పేరు: నంద్యాల	
068862010659	దూదేకుల ఖాసీంపీర
068862014404	డి. సదుపు వెంకట స్వామి
శాఖ పేరు: నరసన్నపేట	
751962000718	సీది తారకేశ్వర్
శాఖ పేరు: నర్సీపట్నం	
400262004498	బట్ట గంగ గణేష్
400262004533	బట్ట గంగ గణేష్
శాఖ పేరు: నెల్లూరు - స్టోన్ హౌస్ పేట్	
789062000184	గల్లా నాగేశ్వర రావు
శాఖ పేరు: పలాస	
069962011687	కేశవరావ్ మురిపింటి
శాఖ పేరు: [illegible]	
306562001347	[illegible]
శాఖ పేరు: పార్వతీపురం	
070162016983	[illegible]
శాఖ పేరు: [illegible]	
285862000543	కాకుటూరు లక్ష్మిరెడ్డి
శాఖ పేరు: పిఠాపురం	
400862004053	అనమల వీర నాగమణి
400862004058	[illegible]
శాఖ పేరు: [illegible]	
204662000682	పాలగిరి సద్దాం హుస్సేన్
శాఖ పేరు: రైల్వే కోడూరు	
430662002327	[illegible]
శాఖ పేరు: రాజంపేట	
067662008487	[illegible]
శాఖ పేరు: రేపల్లె	
400162004333	గుర్రం రాంబాబు
శాఖ పేరు: సత్తెనపల్లి	
285362000577	కాళ్లమూడి నాగేశ్వరరావు
శాఖ పేరు: తాడేపల్లిగూడెం	
253062001256	[illegible]
శాఖ పేరు: తాడిపత్రి	
130562007793	సత్తిరెడ్డి అరుణ్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162007040	రాజమండ్రి ముకుంద ప్రియ
శాఖ పేరు: తుని	
197962013053	[illegible]
శాఖ పేరు: విజయవాడ - మొగల్రాజపురం	
783062000096	తాడేపల్లి వెంకట ప్రభాకర్
శాఖ పేరు: విజయవాడ - ఏలూరు రోడ్	
180362002864	వందిని చౌదరి యలమంచిలి
శాఖ పేరు: విజయవాడ - వన్‌టౌన్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
030362006195	[illegible]
శాఖ పేరు: విశాఖపట్నం - అక్కయ్యపాలెం	
241162000875	యుగేంద్రేశ్వర్ కుదుపూడి
241162000877	యుగేంద్రేశ్వర్ కుదుపూడి
241162001062	శ్రీనివాస శర్మ పేరి
శాఖ పేరు: విజయనగరం	
070262006455	దుప్పాడ సాయి రవి తేజ
శాఖ పేరు: [illegible]	
307262002725	గద్దం వెంకట రమణ
శాఖ పేరు: గద్వాల్	
092062015948	జక్కిరెడ్డి బాల్ నర్సింహులు
శాఖ పేరు: [illegible]	
752562001905	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631262037091	గంగిరెడ్డి శివ శంకర రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-సంజీవరెడ్డి నగర్	
007562020737	బల్‌రామ్ శివ క్రిష్ణ
007562020743	బల్‌రామ్ శివ క్రిష్ణ
శాఖ పేరు: హైదరాబాద్ - సుచిత్ర క్రాస్ రోడ్స్	
384562002128	[illegible]
శాఖ పేరు: జడ్చర్ల, ఆంధ్రప్రదేశ్	
351462009834	[illegible]
శాఖ పేరు: [illegible]	
108562012552	బసంత శివ్ శంకర్ రావ్
శాఖ పేరు: జగిత్యాల	
280862007694	మంతెన శంకరమ్మ
శాఖ పేరు: జనగాం	
070362017588	[illegible]
శాఖ పేరు: [illegible]	
222262000449	[illegible]
222262001746	[illegible]
శాఖ పేరు: కోరుట్ల	
775562000898	[illegible]
శాఖ పేరు: కూకట్‌పల్లి - నిజాంపేట్	
180562003707	బాదం సాయి ప్రతాప్
శాఖ పేరు: నల్గొండ	
059962009791	సిలిగిరెడ్డి సంధ్య
శాఖ పేరు: [illegible]	
321762000344	కొత్తపోతుల వెంకట శివ ప్రసాద్
శాఖ పేరు: [illegible]	
379962004893	[illegible]
శాఖ పేరు: శంషాబాద్	
426662001422	[illegible]
శాఖ పేరు: [illegible]	
794862000096	బొంతు సంజీవరావ్
శాఖ పేరు: ఉప్పల్	
222362000553	[illegible]
శాఖ పేరు: [illegible]	
222462000988	[illegible]
222462001224	ఎమ్‌డి సుందర్ షరీఫ్
శాఖ పేరు: వనపర్తి	
131162024231	గుండు రవికుమార్

తేది: 13.06.2025
ప్రదేశము: అనకాపల్లి, అనంతపురము, అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణ, కర్నూలు, నంద్యాల, ఎన్టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, వై.యస్.ఆర్. అనంతపూర్, సిసికుంట, చిలకలూరిపేట, గద్వాల్, హైదరాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ, నెల్లూరు, వైజాగ్, వనపర్తి, వరంగల్.

సం/- అధీకృత అధికారి,
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

పీసీలు వెంటనే ఇవ్వాలి : మంత్రి స్వామి

కొండపి (టంగుటూరు), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): హౌసింగ్ లబ్దిదారులకు వెంటనే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ఆదేశించారు. మంత్రి తూర్పు నాయుడుపాలెంలోని తన కార్యాలయంలో నియోజకవర్గంలోని తహసీల్దార్‌లతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి తహసీల్దార్‌లతో మాట్లాడుతూ వివిధ రకాల పనులపై కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

విద్యార్థులకు కిట్లు అందజేత

కొండపి, జూన్12 (ఆంధ్రజ్యోతి): వెన్నూరు జడ్పీ స్కూల్‌లోని విద్యార్థులకు విద్యార్థిమిత్ర కిట్, పుస్తకాలను గ్రామ సర్పంచ్ గొరైపాటి సంధ్యారాణి గురువారం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ కొండ్రు మాలకొండయ్య, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

సంతనూతలపాడు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడు తహసీల్దార్ ఎస్ఎల్.నారాయణరెడ్డి గురువారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న తహసీల్దార్ వి.ఆదిలక్ష్మి మద్దిపాడుకు బదిలీ కాగా అక్కడ పనిచేస్తున్న నారాయణరెడ్డి సంతనూతలపాడుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం పలువురు టీడీపీ నాయకులు తహసీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వసతిగృహాల్లో దోమల నివారణకు చర్యలు

మద్దిపాడు, జూన్12(ఆంధ్రజ్యోతి): మద్దిపాడులోని ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో దోమల నివారణ కోసం గురువారం చర్యలు చేపట్టారు. జిల్లా మలేరియా నివారణ అధికారి మధుసూదనరావు, డాక్టర్ ఆనంద్‌మోహన్, ఒంగోలు సబ్ యూనిట్ అధికారి పి.శ్రీనివాసరావు పరిశీలించారు. కార్యక్రమలో హెల్త్ సూపర్‌వైజర్ బాలకోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

మద్దిపాడు, జూన్12(ఆంధ్రజ్యోతి): బూరేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో ఇవాంజెలిన్ మాట్లాడుతూ అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమం ద్వారా ప్రీస్కూల్‌కు 18 మందిని చేర్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ ఎస్.సువర్ణ, సర్పంచ్ ఆర్.అంజమ్మ, సూపర్‌వైజర్ జి.జ్యోతి, శివనాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి



మా అభ్యున్నతికి అహర్నిశలు
శ్రమించి
మాకు మార్గదర్శకులుగా
నిలిచిన మా బావ గారు
స్వర్గీయ గుంటూరు
శ్రీనివాసరావు గారి
మృతి మాకు తీరని లోటు.
ఆయన పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ గుంటూరు శ్రీనివాసరావు గారు
యస్‌బిఐ కాలనీ, నవ్య రెసిడెన్సీ, అద్దంకి
జననం: 16-04-1965 మరణం: 03-06-2025

భార్య: పద్మజ

బావమరిది - చెల్లెలు
కోట శ్రీనివాసకుమార్ - నాగలక్ష్మి
చైర్మన్ : శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానము, శింగరకొండ (2021-2023)
అధ్యక్షులు: శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానము, అద్దంకి (2014-2024)
K & K Consultants Partners & Staff
(H.O) అద్దంకి, (B.O) మార్టూరు.
మరియు మనుమళ్ళు, మనుమరాళ్లు,
కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు

కుమారుడు - కోడలు
ఉదయ్‌భాస్కర్- నాగలక్ష్మి
కుమార్తె - అల్లుడు
వెంకట పుష్పలత - పవన్ కుమార్
చెల్లెలు - మరిది
పార్వతి - సత్యనారాయణ

వైకుంఠ సమారాధన : నేడు ది.13-06-2025 శుక్రవారం,
అద్దంకి SBI కాలనీ, నవ్య రెసిడెన్సీలోని మా స్వగృహం నందు జరుగును.

ఘనంగా తిరునాళ్ల



ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు

- కామేపల్లిలో ఐదు విద్యుత్ ప్రభల ఏర్పాటు
- భారీగా పోలీసుల బందోబస్తు
- భక్తులకు అన్నదానం



పోలీసులకు సూచనలిస్తున్న ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు

జరుగుమల్లి, జూన్12 (ఆంధ్రజ్యోతి): కామేపల్లి పోలేరమ్మ వార్షిక తిరునాళ్ల సందర్భంగా రెండోరోజు గురువారం ఉదయం నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా రాత్రికి గ్రామస్థులు ఐదు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. ప్రభలపై డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. తిరునాళ్ల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దాదాపు 200 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అంగరంగ వైభవం.. నరసింహుడి బ్రహ్మోత్సవం

- ఘనంగా పాతసింగరాయకొండలో వసంతోత్సవం
- స్వామిని దర్శించుకున్న అధిక సంఖ్యలో భక్తులు

సింగరాయకొండ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ సింహాచలంగా పేరుగాంచిన పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన గురువారం మూలవిరాట్ వరాహ లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లు రాజ్యలక్ష్మి, గోదాదేవి, యోగానంద లక్ష్మీనరసింహస్వామి, స్వయంభు ఆంజనేయుడిని పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో స్వామివార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తెల్లవారుజామున గరుడవాహనంపై కొలువుదీరిన స్వామివారిని మోతకాపులు పార్వేట ఉత్సవానికి సోమరాజుపల్లికి మోసుకెళ్లారు. అక్కడి గ్రామస్థులు స్వామికి పందిళ్లువేసి హారతులు పట్టారు. అనంతరం



గరుడవాహనంపై కొలువుదీరిన స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



దేదీప్యమానంగా వెలుగొందుతున్న స్వామివారి దేవస్థానం

ఉదయం చప్పరం వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రికి స్వామికి శాస్త్రోక్తంగా వసంతోత్సవం నిర్వహించారు. అనంతరం మోతకాపులు గ్రామోత్సవానికి తీసుకెళ్లారు. విద్యుత్ అలంకరణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈవో పి.కృష్ణవేణి, ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకటశేషాలక్ష్మీనరసింహాచార్యులు, అర్చకుడు నరసింహాచార్యులు, రికార్డు అసిస్టెంట్ బాపట్ల బ్రహ్మయ్య పాల్గొన్నారు. నేడు ఉదయం స్వామికి కల్యాణం, సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నారు

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో ప్రకాశం

రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు

బాలుర కంటే బాలికలే అధిక ఉత్తీర్ణత

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో జిల్లా విద్యార్థులు విజయఢంకా మోగించారు. రాష్ట్రంలో జిల్లా విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. 98.24శాతం ఉత్తీర్ణతతో అగ్రస్థానంలో నిలిచారు. సప్లిమెంటరీ పరీక్షలకు 4193 మంది హాజరు కాగా 4119 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 2,364 మంది హాజరుకాగా 2,315 మంది.. బాలికలు 1,829మంది హాజరుకాగా 1,804 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర కంటే బాలికలు 0.7శాతం మంది అదికంగా ఉత్తీర్ణులయ్యారు.

ప్రశాంతంగా డీఎస్సీ పరీక్షలు

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మెగా డీఎస్సీ ఆధారిత పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఉదయం సెషన్‌లో ఏడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరగ్గా, 942 మంది అభ్యర్థులకు 891 మంది హాజరు కాగా 51 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో ఏడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి. పరీక్షలకు 837 మంది హాజరు కావాల్సి ఉండగా 755 మంది హాజరుకాగా 82 మంది గైర్హాజరయ్యారు.

పొదిలిలో అలజడికి టీడీపీ శ్రేణులే కారణం

వైసీపీ జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి ఆరోపణలు

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పొదిలిలో జరిగిన వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో టీడీపీ నాయకులే అలజడిని ప్రేరేపించారని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొదిలిలో జరిగిన ఘటనలో టీడీపీ అనుసరించిన తీరు దారుణంగా ఉందన్నారు. పోలీసుల వైఫల్యం వల్లనే పొదిలి ఘటన జరిగిందన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గునుపూడి భాస్కర్‌లు ఘటనను ప్రేరేపించారని ఆరోపించారు. పోలీసులపై రాళ్లు రువ్వింది టీడీపీ శ్రేణులేనన్నారు. అలజడికి యత్నించిన వారిని వదిలిపెట్టి తమ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, నేతలు బత్తుల బ్రహ్మానందరెడ్డి, చుండూరి రవిబాబు, దుంపా రమణమ్మ, బొట్ల సుబ్బారావు, మన్నం శ్రీధర్‌బాబు, కేవీ రమణారెడ్డి, ఇమ్రాన్‌ఖాన్, ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వరరెడ్డి, బొట్లా రామారావు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కేంద్ర బృందం



నీటి తొట్టిని ప్రారంభిస్తున్న అధికారులు

బేస్తవారపేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉపాధి పథకంలో చేపట్టిన పనులను గురువారం బసినేపల్లె గ్రామంలో కేంద్ర బృందం పరిశీలించారు. ఉపాధి ద్వారా చేపట్టిన పండ్ల తోటలు, ఫాంపాండ్లు, నీటి తొట్టెలు, కందకాల పనులను అధికారులు పరిశీలించారు. అనంతరం పొదుపు సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఉపాధి పథకంలో నిర్మించిన గృహాలను పరిశీలించి వారితో సంభాషించారు. కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ షణ్ముఖ్, పీడీ జి.జోసఫ్ కుమార్, ఎంపీడీవో ఏవీ రంగనాయకులు, ఏపీడీ భాస్కర్‌రావు, ఏపీవో గురువరకుమార్, జేవీ నాగేశ్వరరావు, అంబటి రమేష్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు అందజేత

కొండపి, జూన్12 (ఆంధ్రజ్యోతి): వెన్నూరు జడ్పీ స్కూల్‌లోని విద్యార్థులకు విద్యార్థిమిత్ర కిట్, పుస్తకాలను గ్రామ సర్పంచ్ గొర్రెపాటి సంధ్యారాణి గురువారం అందజేశారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కొండ్రు మాలకొండయ్య,హెచ్‌ఎం పాల్గొన్నారు.

విమాన ప్రమాద ఘటనపై ఎంపీ దిగ్ర్భాంతి

ఒంగోలు రూరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : అహ్మదాబాద్‌లో విమాన ప్రమాద ఘటనపై ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గురువారం తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ తీవ్ర ప్రమాద ఘటనలో మృతి చెందిన వారికి సంతాపం తెలిపారు. తీవ్ర గాయాలుపాలైన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

వసతిగృహంలో ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం

ఒంగోలు నగరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులైన విద్యార్థుల కోసం ఒంగోలులో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వసతిగృహంలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విభిన్నప్రతిభావంతులు, వయోవృద్ధులు, హిజ్రాల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన గురువారం ఓ ప్రకటనలో కోరారు. 1 నుంచి 12వ తరగతి, ఆపై తరగతులు చదువుకునే దివ్యాంగులైన విద్యార్థులకు ప్రవేశం ఉంటుందన్నారు. శారీరక అంగవైకల్యం, పాక్షిత అంధత్వం, పాక్షిక వినికిడి లోపం కలిగి ప్రభుత్వ వైద్యశాల నుంచి ధ్రువీకరణ పత్రం కలిగిన వారు అర్హులని, ప్రవేశం పొందిన దివ్యాంగులైన బాలురకు ఉచిత భోజనం, వసతి, ప్రతి నెలా కాస్మోటిక్స్ అందిస్తామని, వివరాలకు 08592-281310 నంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

విద్యారంగానికి పెద్దపీట

- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి
- మూలగుంటపాడు హైస్కూల్‌లో మధ్యాహ్న పథకం ప్రారంభం

సింగరాయకొండ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో విద్యారంగానికి పెద్ద పీట వేస్తున్నామని మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తెలిపారు. మండలంలోని మూలగుంటపాడు ప్రభుత్వహైస్కూల్‌లో గురువారం సన్నబియ్యం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ బడుల్లో విలువలతో కూడిన విద్యతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం పెడతామని దొడ్డుబియ్యంతో పెట్టారని విమర్శించారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారని వివరించారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతశాతం పెరిగిందన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం ముందే ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు పంపిణీ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి. రవి, ఎంఈవో శ్రీనివాసులు, హెచ్‌ఎం హరేరామ్ పాల్గొన్నారు.



విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేస్తున్న మంత్రి స్వామి

సంక్షేమం, అభివృద్ధి వైపు అడుగులు

సింగరాయకొండలో మంత్రి స్వామితో కలిసి విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న సత్య

సింగరాయకొండ, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ సంక్షోభంలో కురుకుపోయిన క్లిష్టపరిస్థితుల నుంచి సంక్షేమం, అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు వేస్తున్నామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదికాలం పూర్తిచేసుకున్న సందర్భంగా గురువారం సింగరాయకొండలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి స్వామితో కలిసి రాష్ట్ర మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. స్థానిక పాకలరోడ్డు నుంచి కందుకూరు రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ వరకూ ర్యాలీ కొనిసాగింది. తొలుత ఎన్టీఆర్, దామచర్ల విగ్రహాలకు పూలమాలలువేసి స్వామి, సత్య నివాళులర్పించారు. అనంతరం భారీకేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పీసీలు వెంటనే ఇవ్వాలి

కొండపి (టంగుటూరు), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): హౌసింగ్ లబ్ధిదారులకు వెంటనే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. మంత్రి తూర్పు నాయుడుపాలెంలోని తన కార్యాలయంలో నియోజకవర్గంలోని తహసీల్దార్‌లతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి తహసీల్దార్‌లతో మాట్లాడుతూ వివిధ రకాల పనులపై కార్యాలయాలకు వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

ఆకట్టుకున్న చిగురు మేఘం నాటిక

కొప్పోలులో కొనసాగుతున్న కళాపరిషత్ ఉత్సవాలు

ఒంగోలు రూరల్, జూన్ 12(ఆంధ్రజ్యోతి) : ఒంగోలు నగర పరిధిలో కొప్పోలు నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో కొప్పోలులో గురువారం రాత్రి ప్రదర్శితమైన చిగురు మేఘం నాటిక గ్రామస్థులను ఆకట్టుకుంది. తల్లి అనారోగ్యంతో బాధపడుతూ డాక్టర్ అయిన కొడుకు చేతిలో తల్లి ఆయువు పోసుకోవడం వంటి ఇతివృత్తంతో ప్రదర్శించిన నాటిక ఆలోచింపజేసింది. డాక్టర్‌గా చదివే సమయంలో తల్లి తన బంగారు ఆభరణాలను కొడుక్కి ఇచ్చింది. తల్లితండ్రులు పడిన కష్టాలను డాక్టర్ గుర్తుచేసుకుంటూ కార్పొరేట్ వైద్యశాలను తన చిన్న గ్రామానికి తరలించి కార్పొరేట్ వైద్యసేవలను అందిస్తారు. ఆ డాక్టర్‌ను గ్రామస్థులు అభినందించారు. పెద్దపెద్ద జబ్బులకు కూడా ఇక్కడ వైద్యం అందిచటంతో వైద్యశాలకు మంచి పేరుప్రతిష్ఠలు వచ్చాయి. ఆ తర్వాత ప్రదర్శించిన కిడ్నాప్ నాటిక కూడా ఎంతగానో ఆకట్టుకుంది. ఈనాటిక ఈ నాటి యువకులు చెడు అలవాట్లుకు గురికావటం దాని నుంచి బయటపడటం లాంటి మంచి సన్నివేశాలు అలరించాయి. కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని ఈ నాటికలో ప్రర్శించారు. అనంతరం కళాకారులను కళాపరిషత్ వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీచెన్నకేశవస్వామి వారి దేవాలయ ట్రస్ట్ శాశ్వత చైర్మన్ శ్రీకొలను వెంకటశేషారెడ్డి, సీపీఎం నాయకులు జి.కొండారెడ్డి, సీపీఐ నాయకులు ఉప్పటూరి ప్రకాశరావు, బీజేపీ నాయకుటు బొద్దులూరి అంజనేయులు పాల్గొన్నారు. నాటికలను కళాపరిషత్ చైర్మన్ కాట్రగడ్డ రఘుపతి బృందం పర్యవేక్షించింది.



చిగురు మేఘం నాటికలో ఓ సన్నివేశం

నేటి ప్రదర్శనలు

కొప్పోలు నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించనున్న ప్రదర్శనలు ఇలా ఉన్నాయి. మొదటగా మాయలపకీర్, సంఘం, సుయోధునుడు, భానుమతి ఏకపాత్రాభినయాలు ప్రదర్శితమవుతాయి. అనంతరం తరమెల్లిపోతున్నదో నాటిక ప్రదర్శిస్తారని కళాపరిషత్ చైర్మన్ కాట్రగడ్డ రఘుపతి తెలిపారు.

గర్భిణులు అర్హులైన వైద్యుల వద్దనే చూపించుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గర్భిణులు అర్హులైన వైద్యాధికారుల వద్దనే చూపించుకోవాలని, నాటు వైద్యులు, ఆర్‌ఎంపీ వైద్యులను ఆశ్రయించవద్దని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో గురువారం జరిగిన పీసీపీఎన్‌డీటీ యాక్ట్ జిల్లా స్థాయి సలహా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్‌ఎంపీలు గర్భిణులకు అల్ట్రా సౌండ్ స్కానింగ్‌కు రిఫర్ చేయకూడదని చెప్పారు. క్రమంతప్పకుండా ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యం పొందడం ద్వారా మాతృమరణాలు, శిశుమరణాలు నియంత్రించవచ్చన్నారు. 9 నెలల గర్భిణికి కనీసం రెండుసార్లు స్కానింగ్ తప్పనిసరి అని, పిల్లల పెరుగుదల తెలుసుకునేందుకు, జన్యుపరమైన వ్యాధులు, అంగవైకల్యాలు నిర్ధారించేందుకు అర్హులైన వైద్యులను సంప్రదించాలని చెప్పారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియాహాస్పటల్స్, ప్రభుత్వ జనరల్ వైద్యశాలల్లో ఉచితంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ తీస్తారన్నారు. స్కానింగ్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు చేసినట్లు తేలితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ సూరిబాబు, సర్వజన ఆస్పత్రి ప్రసూతి విభాగ అధిపతి డాక్టర్ సంధ్యారాణి, సర్వజన ఆస్పత్రి పిల్లల విభాగ డాక్టర్ వేణుగోపాల్, ఐఅండ్‌పీఆర్ ప్రతినిధి డాక్టర్ లక్ష్మీ, సర్ఫ్ ఎన్‌జీవో అధ్యక్షురాలు డాక్టర్ పద్మజ, డాక్టర్లు సౌజన్య, వాణిశ్రీ, శ్రీవాణి, శ్రావణ్‌కుమార్, మాస్ మీడియా అధికారి డి. శ్రీనివాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్లు

చెరువుల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జేసీ గోపాలకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చెరువులు, వాగులు, నీటి తొట్టి వంటి జలవనరుల ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో వాచ్‌డాగ్ కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సంబంధిత శాఖల అధికారులు ఆక్రమణలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల ఆధీనంలో ఉన్న జలవనరులు, చెరువుల పర్యవేక్షణకు తీసుకోవాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఆక్రమణలపై హైకోర్టు ఇచ్చిన చట్టానికి అనుగుణంగా ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ ఫెయిర్లు.. విద్యార్థులకు ఎంతో మేలు



మాట్లాడుతున్న ఎంపీ మాగుంట

ఒంగోలు కలెక్టరేట్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్ తర్వాత దేశ విదేశాల్లో ఎలాంటి కోర్సులు ఉన్నాయి, ఏ కోర్సుకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయో తెలుసుకొనేందుకు ఇలాంటి ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్‌లు ఉపయోగపడతాయని కలెక్టర్ తమీమ్ అన్సారియా చెప్పారు. స్థానిక ఏ1 కన్వెన్షన్‌హాలులో గురువారం బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్రిలియంట్ ఎడ్యుకేషన్ మెగా ఫెయిర్-25 కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ఇలాంటి విద్యాకోర్సులు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. విద్యార్థులు అకడమిక్‌విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని చెప్పారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బ్రిలియంట్ సంస్థ ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో మేలు చేకూర్చనున్నాయన్నారు. అనంతరం మేయర్ గంగాడ సుజాత ల్యాప్‌టాప్ లక్కీ డ్రా తీసి విజేతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్‌కే న్యామతుల్లాబాషా, మేనేజింగ్ డైరెక్టర్ తోహరా, బ్రిలియంట్ సంస్థ కోర్స్ కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, ఈవెంట్ మేనేజర్ నాగార్జునతో పాటు వివిధ యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ముందుగా వివిధ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కలెక్టర్, ఎంపీ పరిశీలించారు.

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

అమ్మకం

పేరాల గొల్లపాలెం రోడ్డు చివరిలో 7.5 సెంట్లలో 2 ఫోర్షన్ ల పాత దొంతుల డాబ అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్ర॥ 92921 55292, 99082 54564

AJO-

WANTED

ప్రముఖ రెస్టారెంట్ నందు పని చేయుటకు క్యాషియర్స్, కెప్టెన్స్, స్టీవార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు సంప్ర॥ సెల్: 9666047473.

AJO-233075

ఉద్యోగ అవకాశములు

జూన్ 15 ఆదివారము ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు. ఇంటర్వ్యూలు జరుగును. ఆసక్తి కలవారు మధుర శ్రీ మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు ఆఫీసు నందు సంప్రదించగలరు. సెల్: 8919154522

AJO-233072

WANTED

ఒంగోలు మంగమూరు రోడ్డులోని నారాయణ పబ్లిక్ స్కూల్ నందు 6th to 8th వరకు తెలుగు, హిందీ టీచర్లు, 6th to 10th వరకు Maths టీచర్లు కావలెను. మరియు Female Warden కావలెను. సంప్ర॥ సెల్: 9849183364

AJO-435

WANTED

ASTRIUM SOLAR SOLUTIONS, ఒంగోలు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్-5 (Sal - 15 to 20K + ఇన్‌సెంటీవ్స్, టెలీకాలర్స్-1. Sal - 15,000/- + ఇన్‌సెంటీవ్స్, టెక్నీషియన్-1, Sal 20,000 + ఇన్‌సెంటీవ్స్), సంప్ర॥ NGO కాలనీ, ఒంగోలు, 7975788605

AJO-433

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లైయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఇంటి స్థలాలు అమ్మబడును

SPSR నెల్లూరు జిల్లా, కందుకూరు పట్టణంలో ఇంటి స్థలాలు గది రూ. 26,000/-లుకు అమ్మబడును స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కలదు. వెంటనే సంప్ర॥ 7032178599

AJO-232929

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఇప్పుడు మీ ఆత్మీయులకు, ప్రకటనల ద్వారా మరింత చేరువకండి.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, ఉద్యోగ, వ్యాపార, బహిరంగ ప్రకటనలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి మరియు అన్నిరకాల ప్రకటనలు కొరకు సంప్ర॥
ఒంగోలు : 99854 11071, 97036 18694, 95053 05888
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358
ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసినవారు మరియు పేపరు పంపిణీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్నా సంప్ర॥
సర్క్యులేషన్ మేనేజర్ : 9985411484

ప్రజా ప్రభుత్వ పాలనలో హామీలన్నీ అమలు


ఎమ్మెల్యే నారాయణరెడ్డికి కేక్ తినిపిస్తున్న నాయకులు


గిద్దలూరులో కేక్ కట్ చేస్తున్న కృష్ణకిశోర్‌రెడ్డి


వైపాలెంలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

- ఎమ్మెల్యే నారాయణరెడ్డి
- కదంతొక్కిన టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు
- గ్రామగ్రామాన ఏడాది పాలన విజయోత్సవాలు

మార్కాపురం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 80 శాతం సంవత్సరానికే అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిదని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా గురువారం పట్టణంలో విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. అల్లూరి పోలేరమ్మ దేవస్థానం వద్ద నుంచి 10.30 గంటలకు ర్యాలీ ప్రారంభమైంది. సుమారు 3 వేల బైక్‌లపై టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పెద్దఎత్తున నినాదాలు చేసుకుంటూ ఆయా పార్టీల జెండాలతో బైక్‌లపై కార్యకర్తలు, యువత కేరింతలు కొట్టారు. పూలసుబ్బయ్య కాలనీ, కరెంట్ ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్, కంభం సెంటర్, గడియార స్తంభం సెంటర్, మెయిన్ బజార్, రథం బజార్, నాయుడువీధి, కాలేజీ రోడ్డు మీదుగా సెవెన్ హిల్స్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడారు. ఈ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తున్నామన్నారు. కొద్ది రోజుల్లో తల్లికి వందనం, రైతులకు రూ.20 వేల సాయం అందుతుందన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. మరోపక్క వైసీపీ నాయకులు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే పనిలో నిమగ్నమయ్యారన్నారు. చివరికి రాజధాని అమరావతి మహిళలను తన మీడియా ద్వారా వైసీపీ అధినేత జగన్ కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయించడం వారి మానసికస్థితికి నిదర్శనమన్నారు. ఇలాంటి వ్యక్తులను ప్రజలు దరిచేరనివ్వరన్నారు. పశ్చిమ ప్రకాశానికి ఏమీ చేయని జగన్ సిగ్గులేకుండా పర్యటనకు వచ్చి విధ్వంసం సృష్టించి వెళ్లారన్నారు. వెలుగొండ ప్రాజెక్టు, మార్కాపురం జిల్లా ఏర్పాటుపై సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మహిళలపై రాళ్లు, చెప్పులతో దాడులు చేయించడం దుర్మార్గచర్యగా పేర్కొన్నారు. త్వరలో ఈ నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు రక్షిత మంచినీటిని అందించేందుకు రూ.390కోట్లతో టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. మార్కాపురం, పొదిలి పట్టణాల్లో కూడా మంచి నీటిని అందించేందుకు రూ.200కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కందుల తెలిపారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున్, మాలపాటి వెంకటరెడ్డి, పఠాన్ ఇబ్రహీంఖాన్, జనసేన, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జిలు ఇమ్మడి కాశీనాథ్, పీవీ కృష్ణారావు, అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దారవీడు : అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ మండలాధ్యక్షుడు మెట్టు శ్రీనివాసులరెడ్డి అన్నారు. దేవరాజుగట్టులోని టీడీపీ మండల కార్యాలయంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు డి.వెంకటేశ్వరరెడ్డి, మాజీ జడ్పీటీసీ జడ్డా రవి, నాయకులు ఆనెకాళ్ల శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

తర్లుపాడు : అన్ని గ్రామాల్లో ప్రభుత్వ ఏడాది పాలన సంబరాలు అంబరాన్నంటాయి. తర్లుపాడులో నాయకులు కేక్ కట్ చేసి పురవీధుల్లో బైకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉడుముల చిన్నపురెడ్డి, పి.గోపీనాథ్ చౌదరి, కంచెర్ల కాశయ్య, లక్ష్మీయ్య, సుబ్బయ్య, మండలయూత్ అధ్యక్షుడు వెంకట్ పాల్గొన్నారు.

గిద్దలూరు టౌన్ : ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాదైన సందర్భంగా గురువారం పట్టణంలో విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను టీడీపీ నాయకుడు ముత్తుముల కృష్ణకిశోర్‌రెడ్డి కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా అభిమానులు టపాసులను పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కృష్ణకిశోర్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్ర అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ శ్రమిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఈ ఏడాదిలో రూ.400కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేశారన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, సొసైటీ బ్యాంక్ చైర్మన్ బాలీశ్వరయ్య, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ షానేషావలి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కంభం : ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం కంభం, అర్ధవీడు మండలాల్లో టీడీపీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కందులాపురం పంచాయతీ ఆవరణలో కేక్ కట్ చేసిన అనంతరం కంభం బాలికోన్నత పాఠశాలలో సన్న బియ్యంతో చేసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు ముత్తుముల కృష్ణకిశోర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం కందులాపురం సెంటర్‌లో పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కొమరోలు : ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు అన్నారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు ముత్తుముల సంజీవరెడ్డి ఇంటి ఆవరణలో గురువారం భారీ కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఆంజనేయస్వామి గుడి వరకు ర్యాలీ నిర్వహించారు. రాజుపాలెంలో విజయోత్సవ ర్యాలీని గిద్దలూరు ఏఎంసీ వైస్ చైర్మన్ గోడి ఓబులరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు తిరుమలరెడ్డి, షేక్ హసీనా, సొసైటీ మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ రైతు నాయకుడు రవింద్రారెడ్డి పాల్గొన్నారు.

బేస్తవారపేట : టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో భూపాల్‌రెడ్డి, సోరెడ్డి మోహన్‌రెడ్డి, రాము, సైదులు, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా విజయోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. నాయకులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చెన్నారెడి, శివారెడ్డి పబ్బతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం : టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా గురువారం టీడీపీ కార్యాలయంలో విజయోత్సవాలను టీడీపీ నాయకులు నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మాజీ ఎంపీపీ మంత్రునాయక్, మాజీ సర్పంచి కంచర్ల సత్యనారాయణగౌడ్, గోళ్ల సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మల్లికార్జున, ఎంపీటీసీ మాజీ సభ్యుడు అచ్యుతరావు, కొత్తమాసు సుబ్రమణ్యం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పల్లెల్లో సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రమైన త్రిపురాంతకంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. పలు గ్రామాల్లో కార్యకర్తలు స్వచ్ఛందంగా కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను పలువురు నాయకులు వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌లు పెంచిన విషయంతోపాటు పలు గ్రామాల్లో ఎన్నో ఏళ్లుగా మురికిరోడ్లుగా ఉన్నవాటిని పల్లెపండుగ పేరుతో వేసిన సిమెంట్ రోడ్ల పరిస్థితిని ప్రజలకు నాయకులు వివరించారు.


కంభం, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడులో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు

MUNICIPALITY, DARSI

E-Procurement Tender Notice

S. No.	Tender Notice No.	Name of the Work	Estimate Amount (Rs.in Lakhs)
1	Works/2025/June/1 to Works/2025/June/4	Darsi Municipality-General Funds-Different Type of Developmental Works at Darsi Municipality	68,11,628.00

Download Start Date & Time : 12/06/2025 11.00 AM
Download End Date & Time : 26/06/2025 04.00 PM
Receipts Bids end Date & Time : 26/06/2025 04.30 PM
PQ Stage Opening Date & Time : 26/06/2025 04.30 PM
For further details visit "www.eprocurement.gov.in
Contact Phone No: 6303620939, 9866182482

Commissioner (FAC),
Darsi Municipality

పిల్లలకు విద్యా కిట్ల పంపిణీ

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని బాపూజీ కాలనీ మున్సిపల్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లను వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ హర్షితా బాబీ, టీ డీపీ నాయకులు కాశీం, ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ పాల్గొన్నారు.


విద్యా కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి

తర్లుపాడు : మండలంలోని పలు పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లను పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పంపిణీ చేశారు. తర్లుపాడులో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి కిట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో అచ్యుత్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు సుధాకర్ పాల్గొన్నారు.

రాచర్ల : విద్యార్థులకు ప్రభుత్వం పం పిణీ చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లను రాచర్లలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంలు గురువారం పంపిణీ చేశా రు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూని ఫాం, బూట్లు, బెల్టు, సాక్స్ బ్యాగ్ విద్యార్థులకు అందించినట్లు వారు తెలిపారు.

ఎర్రగొండపాలెం : వైపాలెం కస్తూర్బా పాఠశాలలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు విద్యా కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌వో తిరుమలదేవి, మాజీ ఎంపీపీ మంత్రునాయక్, మాజీ సర్పంచి కంచర్ల సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు గురువారం విద్యాకిట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యంతో తయారు చేసిన అన్నాన్ని విద్యార్థులకు ఒడ్డించారు. ఎగువ చెర్లోపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు టీడీపీ నాయకులు విద్యా కిట్లను అందజేశారు. సన్నబియ్యంతో వండి అన్నం ఒడ్డించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామాంజనేయులు, బట్టు సుధాకర్‌రెడ్డి, శేషాద్రి, చం టి, శివారెడ్డి సీమరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావాలి

రాచర్ల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి పనుల్లో అందరూ భాగస్వాములు కావాలని అనుమలవీడు టీడీపీ యువనాయకుడు అంబవరం శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రామసమీపంలో గంగమ్మ చెరువుకట్టపై ఏపుగా పెరిగిపోయిన చిల్లకంపను గురువారం తొలగించారు. చెరువుకట్ట ఇరువైపులా కట్ట సమీపంలోని దళిత శ్మశాన స్థలంలో చిల్లకంప చెట్లు పెరిగి ప్రజలు నడవడానికి కూడా వీలులేని దుస్థితి ఏర్పడింది. ఈ సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి తక్షణమే సొంత నిధులు వెచ్చించి ఎక్స్‌కవేటర్‌తో చిల్లకంపను తొలగించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పల్నాటి లతీఫ్, నీటి సంఘం అధ్యక్షులు పి.నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు షేక్ బురుజుల గఫూర్, టీడీపీ నాయకులు బి.వి.రమణరెడ్డి, వి.శివరామిరెడ్డి, షేక్ మున్నీ, పి.ఆంజనేయులు పాల్గొన్నారు.


ఎక్స్‌కవేటర్‌తో చిల్లకంపను తొలగిస్తున్న టీడీపీ నాయకులు

ప్రభుత్వ కోఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాల ప్రారంభం

గిద్దలూరు టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని యాదవ బజారులోని ఎంపీయూపీ పాఠశాలను ఈ విద్యా సంవత్సరం నుంచి కోఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలగా ఏర్పాటు చేశారు. గురువారం ఈ పాఠశాలను టీడీపీ నాయకులు ముత్తుముల క్రిష్ణకిశోర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని రకాల వసతులను ఏర్పాటు చేస్తూ నాణ్యమైన ఉచిత విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎంఈవో కావడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 382 మంది విద్యార్థులు ఉండగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కో ఎడ్యుకేషన్ ఉన్నత పాఠశాలగా ప్రభుత్వం మార్చిందని తెలిపారు.


చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

తల్లికి వందనంపై హర్షం

పెద్ద దోర్నాల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : తల్లికి వందనం అమలుపై తెలుగు తమ్ముళ్లు హర్షం ప్రకటిస్తూ స్థానిక నటరాజు కూడలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి గురువారం రాత్రి పాలాభిషేకం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల నేపథ్యంలో పాఠశాలల ప్రారంభంతో తల్లుల ఖాతాల్లోకి రూ.13,000 ఎంత మంది పిల్లలున్నా అందరికీ జమ చేయనుండడంతో తమ్ముళ్లు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇంకొన్ని రోజుల్లో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అములులోకి రానుందని తెలిపారు. కార్యక్రమంలో బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, ఎలకపాటి చంచయ్య, చల్లా వెంకటేశ్వర్లు,షేక్ భాష, తాతిరెడ్డి, గోవిందు, అర్ధవీటి శ్రీను పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో అక్షరాభ్యాసం

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సీడీపీవో పద్మావతి ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి అంగన్‌వాడీలలో అందిస్తున్న సౌకర్యాలను వివరించారు. చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పద్మావతి కోరారు. అంగన్‌వాడీ సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగాలకు ఎంపిక

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : నేతాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాంపిటేటీవ్ ఎగ్జామ్స్ కేంద్రంలో శిక్షణ పొందిన ఇద్దరు బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం సంస్థ గౌరవ సలహాదారు కాశిరెడ్డి మాట్లాడుతూ.. తమ కేంద్రంలో శిక్షణ పొందిన గోళ్ల లక్ష్మీ వెంకటరాకేష్ క్లర్క్ ఉద్యోగానికి, మేడిగ గణేష్ కుమార్ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో లోకల్ బ్యాంకు ఆఫీసర్‌గా ఎంపికైనట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారిని అభినందించారు.

ఈకేవైసీ చేయించుకోవాలి

గిద్దలూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రైతులందరూ రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని వ్యవసాయాధికారి వై.విజయభాస్కర్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలో ప్రారంభిస్తున్న దృష్ట్యా ఈపథకం ద్వారా లబ్ధి పొందపోయే రైతులు తమ ఆధార్ కార్డు తీసుకుని రైతు సేవా కేంద్రానికి వెళ్లి వెంటనే ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. ఈకేవైసీ చేసుకునేందుకు రైతు సేవా కేంద్రాలలో ఏర్పాట్లు చేశామన్నారు.

ప్రారంభమైన గురు పౌర్ణమి ఉత్సవాలు

మార్కాపురం వన్‌టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : నెహ్రూ బజార్‌లోని షిరిడీ సాయి మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సాయి నాథుని విగ్రహానికి ప్రత్యేక అలంకరణలు చేసి పూజలు, సాయి పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర కార్యదర్శి గోపాలుని హరిహరరావు మాట్లాడుతూ.. నేటి నుంచి జూలై 7 వరకు గురు పౌర్ణమి ఉత్సవాలు నిర్వహిస్తారని తెలిపారు. 18వ తేదీ వరకు సాయి భిక్ష, 19 నుంచి 25వ తేదీ వరకు బాబా జీవిత చరిత్రపై ఉపన్యాసాలు, 26 నుంచి జూలై 2 వరకు రాత్రింబవళ్లు వారం రోజులు భక్తులతో బాబా జీవిత చరిత్ర అఖండ పారాయణం నిర్వహిస్తారని తెలిపారు. జూలై 3 నుంచి 5 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, జూలై 6న షిరిడీ నుంచి వచ్చే బాబా పాదకుల ఊరేగింపు నిర్వహిస్తారని, 10న గురుపౌర్ణమి, 11న రథోత్సవం నిర్వహిస్తారని తెలిపారు.

వైభవంగా తిరుమలనాథుని సింహ వాహన సేవ

పెద్దారవీడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాజంపల్లిపై వెలసిన గొడ్రాలికొండ తిరుమలనాథస్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవేరులతో కూడిన తిరుమలనాథుని బుధవారం సింహ వాహనంపై ఊరేగించారు. ఆలయ వేద పండితులు భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాన క్రతువులు నిర్వహించారు. స్వామివారు, అమ్మవార్ల మూలవిరాట్, ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఈసందర్భంగా కల్యాణ ఉభయదాతలు స్వామి, అమ్మవార్లకు పుష్పాధికాలు, ప్రసాదాలు సమర్పించారు. వివిధ కుల సత్రాలవారు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.


సింహవాహనంపై తిరుమలనాథుడు

రీ-సర్వే డీటీగా స్వాతి

రాచర్ల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాచర్ల రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా వై.స్వాతి నియమితులయ్యారు. ఆమె గిద్దలూరులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీగా పని చేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా ఇక్కడకు రీసర్వే డీటీగా వచ్చారు. రాచర్లలో పని చేస్తున్న రీసర్వే డీటీ జి.భారతీబాయి బేస్తవారపేటకు బదిలీ అయ్యారు.

పొదిలి వ్యవసాయాధికారిగా శ్రీనివాసరెడ్డి

పొదిలి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పొదిలి వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. మార్కాపురంలో వ్యవసాయాధికారిగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో పొదిలికి వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మండలంలో వ్యవసాయశాఖకు సంబంధించిన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి రైతులకు తెలియకపోయిన కార్యాలయానికి వచ్చి తెలుసుకోవచ్చన్నారు. ఎప్పుడు అందుబాటులో ఉంటానని, సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

14 నుంచి ఆర్టీసీ బస్ పాస్‌లు

పొదిలి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్‌పాస్‌లకు సంబంధించి కొత్త సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేస్తున్న క్రమంలో ఈనెల 14 నుంచి అన్ని రకాల ఆర్టీసీ బస్సు పాస్‌లు అందజేస్తామని ఆర్టీసీ డీఎం శంకరరావు తెలిపారు. కనుక విషయాన్ని విద్యార్థులతోపాటు పలురకాల పాస్‌లు ఉన్నవారు గమనించాలని తెలిపారు. ఆన్‌లైన్ బస్‌పాస్‌ల కోసం ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునే వెసులుబాటు కల్పించామన్నారు. కనుక విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దాడి కేసులో 9మంది వైసీపీ మూకల అరెస్టు

పొదిలి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పొదిలి పొగాకు బోర్డ్ పర్యటనలో మహిళలు, పోలీస్ సిబ్బందిపై రాళ్లతో దాడి చేసిన ఘటనలో 9 మందిని అరెస్టు చేసినట్లు ఒంగోలు అడిషనల్ ఎస్పీ కే నాగేశ్వరరావు, దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ తెలిపారు. అరెస్టయిన వారిలో ఏ2గా మోరా శంకరరెడ్డి, తువ్వపాడు గ్రామం (కొనకనమిట్ల మండలం), ఏ4 బిజ్జం వెంకటసుబ్బారెడ్డి సూరేపల్లి గ్రామం (కంభం మండలం), ఏ5 రావూరి చిన వెంకటరాజు ఎల్‌కోట (కంభం మండలం), ద్వారాజుగట్టు సుబ్బరాయుడు కందులపురం (కంభం మండలం), ఏ1 శాగం రవీంద్రారెడ్డి బొట్లపాడు (దర్శి మండలం), ఏ3 చొప్పరపు వీరాంజనేయులు యడవల్లి గ్రామం (కనిగిరి మండలం), ఏ4 షేక్ ఇస్తియాజ్ నవాబుమిట్ట (పొదిలి), ఏ6 చీదా కోటేశ్వరరావు దాసర్లపల్లి (పొదిలి మండలం), ఏ7గా యాటగిరి బాల చెన్నయ్య దొండ్లేరు గ్రామం (పొదిలి మండలం) ఉన్నట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పాద్ర రోడ్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో జూన్ 23, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / ఇ-వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అనంతపూర్ - బళ్లారి రోడ్	
460462000235	[illegible]
శాఖ పేరు: [illegible]	
067762014443	సబ్బెళ్ల ధర్మారెడ్డి
067762015876	[illegible]
శాఖ పేరు: [illegible]	
307162001777	పినుగుపల్లి మరియమ్మ
శాఖ పేరు: బొమ్మయ్యగారి పల్లె	
284462000477	ఆర్ వెంకటరమణారెడ్డి
శాఖ పేరు: కడప	
067462014218	నారాయణ రెడ్డి అందనూరు
శాఖ పేరు: దర్శి	
782962000255	నామతోటి ప్రసన్న
782962000353	వీరంరెడ్డి మల్లికార్జునరెడ్డి
శాఖ పేరు: డోన్	
794962000134	మాదిగ రాజశేఖర్
794962000335	రాగిమను కమలాకర్
శాఖ పేరు: గుడివాడ	
061162006905	చిట్టూరి పాములరావ్
శాఖ పేరు: గుంటూరు	
630762031468	ఉప్పు అరుణ కుమారి
శాఖ పేరు: గుంటూరు - కొత్తపేట	
664962602496	పవన్ కళ్యాణ్ రాగిడి
శాఖ పేరు: ఐ.ఎస్. జగన్నాథపురం	
286662000248	సుంకర అప్పన్న
శాఖ పేరు: [illegible]	
307462000455	[illegible]
307462001253	వీరపల్లి వెంకటరెడ్డి
307462001224	బొక్కల చిన్న అంజమ్మ
శాఖ పేరు: కదిరి	
395462003510	పటాన్ గఫూర్ ఖాన్
395462004242	బి చిన్న బాబునాయక్
శాఖ పేరు: కాకినాడ - సర్పవరం	
247762001905	సైది రమేష్ కుమార్
శాఖ పేరు: కనిగిరి	
069862016912	ముంగర ఎర్ర నాగయ్య
శాఖ పేరు: [illegible]	
752462000986	జమల రామకృష్ణ
శాఖ పేరు: కొవ్వూరు	
377962002576	తాడ్పూరు కాంతమ్మ
శాఖ పేరు: కర్నూలు - సి క్యాంప్	
756762002010	బింగిదొడ్డి రమేష్
శాఖ పేరు: మాచర్ల, ఆంధ్రప్రదేశ్	
377062003538	కుక్కమూడి అశోక్
శాఖ పేరు: మదనపల్లి	
067362036480	కె గౌతం రెడ్డి

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
307562000730	[illegible]
శాఖ పేరు: [illegible]	
788962000112	రాజశేఖర్ జక్కం
శాఖ పేరు: నాయుడుపేట	
069462012198	మొండెం చెంచు సాయి
069462012200	గంధం [illegible]
069462012204	అందాలమాల విజయమ్మ
శాఖ పేరు: నంద్యాల	
068862010659	దూదేకుల ఖాసింపీర
068862014404	డి. నడిపి వెంకట స్వామి
శాఖ పేరు: నరసన్నపేట	
751962000718	సీది తారకేశ్వర్
శాఖ పేరు: నర్సీపట్నం	
400262004498	బట్ల గంగ గణేష్
400262004533	బట్ల గంగ గణేష్
శాఖ పేరు: నెల్లూరు - స్టోన్ హౌస్ పేట్	
789062000184	గల్లా నాగేశ్వర రావు
శాఖ పేరు: పలాస	
069962011687	కేశవరావ్ మురిపింటి
శాఖ పేరు: [illegible]	
306562001347	[illegible]
శాఖ పేరు: [illegible]	
070162016983	[illegible]
శాఖ పేరు: [illegible]	
285862000543	కాకుటూరు లక్ష్మిరెడ్డి
శాఖ పేరు: పిఠాపురం	
400862004053	అనమల వీర నాగమణి
400862004058	[illegible]
శాఖ పేరు: [illegible]	
204662000682	పాలగిరి సద్దాం హుసేన్
శాఖ పేరు: రైల్వే కోడూరు	
430662002327	[illegible]
శాఖ పేరు: రాజంపేట	
067662008487	[illegible]
శాఖ పేరు: రేపల్లె	
400162004333	గుర్రం రాంబాబు
శాఖ పేరు: సత్తెనపల్లి	
285362000577	రాజక్షమూడి నాగేశ్వరరావు
శాఖ పేరు: [illegible]	
253062001256	[illegible]
శాఖ పేరు: [illegible]	
130562007793	సర్రెడ్డి అరుణ్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162007040	రాజమండ్రి ముకుంద ప్రియ
శాఖ పేరు: తుని	
197962013053	[illegible]
శాఖ పేరు: విజయవాడ - మొగల్రాజపురం	
783062000096	తాడేపల్లి వెంకట ప్రభాకర్
శాఖ పేరు: విజయవాడ - ఏలూరు రోడ్	
180362002864	నందిని చౌదరి యలమంచిలి
శాఖ పేరు: విజయవాడ - వన్‌టౌన్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
030362006195	[illegible]
శాఖ పేరు: విశాఖపట్నం - అక్కయ్యపాలెం	
241162000875	యుగేంద్రేశ్వర్ కుదుపూడి
241162000877	యుగేంద్రేశ్వర్ కుదుపూడి
241162001062	శ్రీనివాస శర్మ పేరి
శాఖ పేరు: విజయనగరం	
070262006455	దుప్పాడ సాయి రవి తేజ
శాఖ పేరు: [illegible]	
307262002725	గట్టెం వెంకట రమణ
శాఖ పేరు: గద్వాల్	
092062015948	జక్కిరెడ్డి బాల నర్సింహులు
శాఖ పేరు: [illegible]	
752562001905	ఎం. చంద్రశేఖర్
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631262037091	గంగిరెడ్డి శివ శంకర రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-సంజీవరెడ్డి నగర్	
007562020737	బలరామ్ శివ క్రిష్ణ
007562020743	బలరామ్ శివ క్రిష్ణ
శాఖ పేరు: హైదరాబాద్ - సుచిత్ర క్రాస్ రోడ్స్	
384562002128	[illegible]
శాఖ పేరు: జడ్చర్ల, ఆంధ్రప్రదేశ్	
351462009834	[illegible]
శాఖ పేరు: [illegible]	
108562012352	బసంత శివ శంకర్ రావ్
శాఖ పేరు: జగిత్యాల	
280862007694	మంతెన శంకరమ్మ
శాఖ పేరు: జనగాం	
070362017588	[illegible]
శాఖ పేరు: [illegible]	
222262000449	[illegible]
222262001746	[illegible]
శాఖ పేరు: కోరుట్ల	
775562000898	[illegible]
శాఖ పేరు: కూకట్‌పల్లి - నిజాంపేట్	
180562003707	బాదం సాయి ప్రతాప్
శాఖ పేరు: నల్గొండ	
059962009791	సిరిగిరెడ్డి సంధ్య
శాఖ పేరు: [illegible]	
321762000344	కొత్తపోతుల వెంకట శివ ప్రసాద్
శాఖ పేరు: [illegible]	
379962004893	[illegible]
శాఖ పేరు: [illegible]	
426662001422	[illegible]
శాఖ పేరు: [illegible]	
794862000096	బొంతు సంజీవరావ్
శాఖ పేరు: ఉప్పల్	
222362000553	[illegible]
శాఖ పేరు: [illegible]	
222462000988	[illegible]
222462001224	ఎమ్‌డి సుందర్ షకీర్
శాఖ పేరు: వనపర్తి	
131162024231	గుండు రవికుమార్

తేది: 13.06.2025
ప్రదేశము: అనకాపల్లి, అనంతపురము, అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణ, కర్నూలు, నంద్యాల, ఎన్‌టిఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, వై.యస్.ఆర్. అనంతపూర్, సిసికుంట, చిలకలూరిపేట, గద్వాల్, హైదరాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ, నెల్లూరు, వైజాగ్, వనపర్తి, వరంగల్.

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

సీఎస్‌పురం(పామూరు), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): దర్శిలో ఈనెల 21,22,23 తేదీల్లో జరిగే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయలని ఆపార్టీ మండల కార్యదర్శి ఎస్‌కే పెద్దమస్తాన్ పిలుపునిచ్చారు. గురువారం సీఎస్‌పురం ఎస్టీ కాలనీలో గువ్వల నరసింహులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల పక్షాన సీపీఐ నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఆగస్టు 23,24,25 తేదీల్లో ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు మౌలాలి, ఎస్.రమేష్, శాంతి, అల్లూరమ్మ, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

విమాన ప్రమాదం బాధాకరం

దర్శి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటన బాధాకరమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన భారతదేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.

పింఛన్లు మంజూరు

పామూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పామూరు, సీఎస్‌పురం మండలాల్లో 149 స్పౌజ్ పింఛన్లు మంజూరైనట్లు ఎంపీడీవో బ్రహ్మయ్య తెలిపారు. పామూరు మండలంలో 80 మదికి, సీఎస్‌పురం మండలంలో 69 మందికి పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. 2023 డిసెంబరు నుంచి 2024 అక్టోబరు వరకు పింఛన్ పొందుతూ భర్త మృతి చెందిన కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు వారిస్థానంలో భార్యలకు ప్రభుత్వం స్పౌంజ్ పింఛన్లు మంజూరు చేసిందని ఎంపీడీవో తెలిపారు.

90ఏళ్ల రైల్వే పెన్షనర్‌కు సన్మానం

దొనకొండ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): దొనకొండలోని రైల్వే పింఛనర్స్ అసోసియేషన్‌లో సీనియర్ సభ్యుడిగా కొనసాగుతున్న జేఎస్ రాజు 90వ పుట్టినరోజు వేడుకలను పింఛనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బి.జయరాజ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. జేఎస్ రాజు దొనకొండలోని రైల్వే లోకోషెడ్‌లో ఫిట్టర్‌గా పనిచేసి దాదాపు 32 సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందాడు. రైల్వే పింఛనర్స్ సంఘం సభ్యులు ఆయనతో కేకు కట్ చేయించి సన్మానించారు.

కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో గేదె మృతి

పామూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): హెల్త్ సెంటర్ నిర్మించిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో సెప్టిక్ ట్యాంకులో గేదె పడి మృతిచెందిన ఘటన మండలంలోని తూర్పుకట్టకిందపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గత ప్రభుత్వ హాయాంలో బీసీ కాలనీలో హెల్త్ సెంటర్ నిర్మించారు. సెప్టిక్ ట్యాంకు నిర్మించి దానిపై మూత వేయకుండా వదిలివేశారు. ఈనేపథ్యంలో గ్రామానికి చెందిన రాయ మాల్యాద్రికి చెందిన లక్ష రూపాయల విలువ కలిగిన గేదె ప్రమాదశాత్తు మూతలేని సెప్టిక్ ట్యాంకులో పడి మృతి చెందింది. బాధిత రైతుకు న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- కనిగిరి ప్రాంతంలో ఏడాదిలో ఎన్నో పనులు
- ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



ఏడాదిగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఉగ్ర, నాయకులు

కనిగిరి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనతో కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. గురువారం స్థానిక అమరావతి ప్రాంగణంలో ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేకు కట్‌చేసి శ్రేణులకు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో జగన్ ప్రభుత్వం రాక్షస పాలన సాగించిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం చేసిన తప్పులకు రాష్ట్రం ఆర్థిక మాంద్యంలోకి నెట్టబడిందన్నారు. ఈ తరుణంలో ఏడాదిగా సీఎం చంద్రబాబు ఎన్నో ఆర్థిక సవాళ్ళను ఎదుర్కొంటూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పాలన సాగించి ప్రజల మన్ననలను పొందారన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేసి పశ్చిమ ప్రకాశాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న తాను కనిగిరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. అందులోభాగంగానే రైల్వేలైన్, బైపాస్, రిలయన్స్ బయోగ్యాస్, కంగారు మదర్‌కేర్ సెంటర్, సాగర్‌నీటి సరఫరాలో అంతరాయాలను తొలగించేందుకు ప్రత్యేకంగా నూతన పైపులైన్లు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కనిగిరి ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే తలంపుతో అనునిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. త్వరలో కనిగిరిలో రైతుబజార్, ట్రిపుల్‌ఐటీ, గన్నవరం బ్రిడ్జ్ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం ఏడాదిగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పోస్టర్‌ను విడుదల చేశారు.

కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, రాచమల్ల శ్రీనివాసులురెడ్డి, పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, ఫిరోజ్, ముచ్చుమూరి చెంచిరెడ్డి, బాలు ఓబులు రెడ్డి, ముచ్చుమూరి చెంచిరెడ్డి, తిరుపాలు, నజిముద్దీన్, తెలుగుమహిళలు కరణం అరుణమ్మ, షేక్ వాజిదాబేగం తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లిలో.. పీసీపల్లి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు గురువారం పీసీపల్లిలో సంబరాలు జరుపుకున్నారు. కేకును కట్‌చేసి శ్రేణులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

పామూరులో.. పామూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు కేకు కట్ చేశారు. కార్యక్రమంలో ఏ.ప్రభాకర్‌చౌదరి, ఉప్పలపాటి హరిబాబు, ఎన్. సాంబయ్య, సర్పంచ్ కొండబాబు, బీజేపీ నాయకుడు కేవీ రమణయ్య, జనసేన నాయకులు వై .రహీముల్లా, పత్తు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్లలో.. వెలిగండ్ల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): వెలిగండ్లలోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డావెంకట సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి, కొండు భాస్కర్‌రెడ్డి, చిలకల వెంకటేశ్వర్లు, కేసరి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి
- శంకరాపురం నుంచి ముండ్లమూరు వరకు మోటారు సైకిల్ ర్యాలీ



మోటారు సైకిల్‌ర్యాలీలో పాల్గొన్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ తదితరులు

ముండ్లమూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఏడాది కావటంతో గురువారం మండలంలోని శంకరాపురం నుంచి ముండ్లమూరు వరకు ఎనిమిది కిలో మీటర్లు దాదాపు రెండు వేల మోటారు సైకిళ్ళతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముండ్లమూరు బస్టాండ్ సెంటర్‌లో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి భారీ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకవైపు అభివృద్ధి ఫలాలు, మరోవైపు సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. ఏడాదిలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ - 6 హామీల్లో ఇప్పటికే 75 శాతం హామీలను నెరవేర్చి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకెళుతున్నారని అన్నారు. దర్శి నియోజకవర్గంలో ఏడాదిలో కాలంలోనే రూ.130 కోట్లు మంజూరు చేయించి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెట్టినట్లు చెప్పారు. టీడీపీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా తాను ముందుండి అండగా నిలుస్తానన్నారు. దర్శి నియోజక వర్గానికి త్వరలోనే అనేక పరిశ్రమలు తీసుకురావటం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ లలిత్‌సాగర్, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మునిసిపల్ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, తాళ్ళూరు, దర్శి, కురిచేడు, దొనకొండ మండల అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, మోడి ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, నెమలయ్య, తదితరులు పాల్గొన్నారు.

దొనకొండలో.. దొనకొండ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ మండల అధ్యక్షుడు మోడి ఆంజనేయులు ఆధ్వర్యంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కేకు కట్‌చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగులపాటి శివకోటేశ్వరరావు, పులిమి రమణయాదవ్, వడ్లమూడి చెన్నయ్య, శృంగారపు నాగసుబ్బారెడ్డి, పత్తి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పారువేట

- ఘనంగా వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



అశ్వవాహనాన్ని ప్రారంభిస్తున్న డీసీ చంద్రశేఖర్



టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుంటున్న మహిళలు

పామూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పామూరులోని శ్రీమదన వేణుగోపాలస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గురువారం స్వామివార్ల పారువేట కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అశ్వవాహన పారువేట కార్యక్రమాన్ని మాలకొండ ఈవో, డీసీ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఉదయం ఆలయ అర్చకులు నారాయణం సత్యబాబు, ఈవో నరసింహబాబు ఆధ్వర్యంలో విశ్వక్సేణపూజ, పుణ్యావచనం, నిత్యహోమం, విశేష పూజలు, హారతులు, నైవేద్యం సమర్పించారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. సాయంత్రం దేవస్థానం వద్ద నుంచి ప్రత్యేకంగా అలంకరించిన అశ్వవాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం నిర్వహించారు. సీఐ ఎం.భీమానాయక్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ టి.కిశోర్‌బాబు పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. ముందుగా దేవస్థానంలో టీడీపీ మండల కార్యదర్శి పువ్వాడి వెంకటేశ్వర్లు, బొయిళ్ల నారాయణరెడ్డి, కేవీ రమణయ్య, కావిటి సుబ్బయ్య, నల్లబోతుల వెంకటేశ్వర్లు, తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. మహిళ భక్తులు ధ్వజస్తంభం వద్ద టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల కార్యక్రమాల్లో చల్లా సుబ్బారావు, ఎన్.నాగేశ్వరరావు, రాఘవులు, ప్రసాద్, చల్లా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి అచ్చమాంబ బ్రహ్మోత్సవాలు

పామూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రఘునాధపురం, కమ్మవారిపాలెం గ్రామాల్లో వెలసి ఉన్న శ్రీఅచ్చమాంబ బ్రహ్మోత్సవాలను ఈనెల 18 నుంచి 22తేది వరకు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన చైర్మన్ అడుసుమల్లి నరసింహులు తెలిపారు. గురువారం దేవస్థాన ఆవరణలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆలయ ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్యతో కలిసి ఆవిష్కరించారు. బహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 22న రాష్ట్రస్థాయి ఎడ్లబల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వై.బాల, ప్రభాకర్‌చౌదరి, కోటపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం



గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

కనిగిరి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): విద్యారంగాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో గురువారం రూ.23 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే సరళమైన రీతిలో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫారమ్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్టు చెప్పారు. ప్రతి విద్యార్థికి విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలన్నారు. అనంతరం విద్యార్థినులకు విద్యాకిట్లు పంపిణి చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంటర్మీడియట్ సప్లి మెంటరీలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఎమ్మెస్సార్ బాలికల కళాశాల విద్యార్థినులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవోల సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి రామిరెడ్డి, ఎంఈవోలు నారాయణరెడ్డి, సంజీవి, హెచ్‌ఎం కలవ విజయలక్ష్మి, ఎమ్మెస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, టీడీపీ నాయకులు తమ్మినేని శ్రీని వాసుల రెడ్డి, నారాయణ, కేవీఎస్ గౌడ్ పాల్గొన్నారు.



బల్లిపల్లిలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించిన సూపర్‌వైజర్ పార్వతమ్మ

అంగన్‌వాడీల్లో సామూహిక అక్షరాభ్యాసం

కనిగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): చిన్నారులకు బాల్యం నుంచే బంగారు బాటలు వేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పార్వతి అన్నారు. మండలంలోని బల్లిపల్లి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వివిధ రకాల వస్తువులు, బొమ్మలతో కూడిన విద్యాభ్యాసం చేస్తున్నట్లు చెప్పారు. కేంద్రాల్లో చిన్నారులకు విద్యతో పాటు మంచి బలవర్ధకమైన పౌష్టికాహారం అందిస్తున్నట్టు చెప్పారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వెంకటేశ్వరరెడ్డి, ఆదిరెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు షర్మిల, అరుణ, సుజాత, శివకుమారి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

దొనకొండలో..

దొనకొండ, జూన్ 12(ఆంధ్రజ్యోతి): స్థానిక వీవీపురం అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త నసీమా ఆధ్వర్యంలో చిన్నారులకు గురువారం అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రీస్కూల్ కార్యక్రమాల పట్ల తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన పౌష్టికాహారంతో పాటు ఆటపాటలతో చక్కని విద్యను అందించటం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాల లోపు పిల్లలను చేర్పించాలని కోరారు. అనంతరం వీవీపురం, బ్రహ్మారావుపేట కేంద్రాల పరిధిలోని చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

విద్యామిత్ర కిట్లు పంపిణీ

పీసీపల్లి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పాఠశాలలు పునఃప్రారంభమైన రోజే విద్యార్థులకు ప్రభుత్వం విద్యామిత్ర కిట్లు పంపిణీ చేసింది. గురువారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద పాఠశాలలకు సన్నబియ్యాన్ని పంపిణీచేశారు. అలాగే, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ బ్యాగ్‌లు, బూట్లు, బెల్ట్‌లు, టైలను పంపిణీచేశారు. గత ప్రభుత్వంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన రెండు మూడు నెలలకు కూడా విద్యాకిట్లు విద్యార్థులకు అందేవికావు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమైన రోజే కూటమి ప్రభుత్వం కిట్లను అందించడంతో పాటు సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం అందించడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కేజీబీవీలో ఎంఈవోలు ఆర్.శ్రీనివాసులు, సంజీవి, టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య తదితరులు విద్యార్థినులకు విద్యామిత్ర కిట్లను పంపిణీచేశారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రాధాన్యం

సీఎస్‌పురం(పామూరు), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకంలో భాగంగా ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను గురువారం విద్యార్థులకు సర్పంచ్ శ్రీరాం పద్మావతి పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పాఠశాలలు ప్రారంభంరోజే విద్యా కిట్లను అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం షేక్ ఖాదరున్నీసా, ఎస్‌ఎంసీ చైర్మన్ షేక్ హుస్సేన్‌బీ, బి.మోహన్‌రావు, టీడీపీ నాయకులు ఎన్‌సీ మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, బి.వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం

పామూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మధ్యాన్న భోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తుందని తహసీల్దార్ ఆర్.వాసుదేవరావు తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని టీడీపీ నాయకులతో కలిసి గురువారం పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య, ఎంఈవో కరుణకుమారి, టీడీపీ నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనువాసులు, ఉప్పలపాటి హరిబాబు, ప్రిన్సిపాల్ కటకం సజన తదితరులు ఉన్నారు. అలాగే, మండలంలోని బొట్లగూడూరులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వై.బాల, ప్రభాకర్‌చౌదరి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణి చేశారు.

సమీకృత వ్యవసాయ విధానం పాటించాలి

దర్శి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): రైతులు సమీకృత వ్యవసాయ విధానాన్ని అవలంబించాలని నోడల్ ఆఫీసర్ టి.మానస సూచించారు. మండలంలోని రామచంద్రాపురం, కొత్తరెడ్డిపాలెం గ్రామాల్లో గురువారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు సాగు ఖర్చులను తగ్గించుకునేందుకు యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. పచ్చిరొట్టె ఎరువులు వాడి భూముల్లో సారవంతాన్ని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి బాలకృష్ణానాయక్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ప్రయోజనాలు

ముండ్లమూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): భూసార పరీక్షలు రైతులకు ఎంతో ఉపయోగకరమని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.రమేష్ అన్నారు. పంటలు సాగుచేసే ముందు ప్రతి రైతు పొలాన్ని పరీక్ష చేయించుకోవాలన్నారు. గురువారం మండలంలోని పసుపుగల్లు, రెడ్డినగర్ గ్రామాల్లో జరిగిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ ప్రీఖరీఫ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కందిలో ఎల్‌ఆర్‌జీ 52, బీఎస్‌ఎంఆర్ 736 రకాలు ఎండు తెగులు, బూజు తెగులును తట్టుకుంటాయన్నారు. వరిలో బీపీటీ 2295, బీపీటీ 2595, బీపీటీ 2270, 2582 రకాలు అగ్గి తెగులు, సుడి దోమను తట్టుకుంటాయన్నారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం నోడల్ అధికారి కె.సంధ్యారాణి, బీటీఎం రామిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫరూక్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు

తాళ్లూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు సన్నబియ్యంతో చేసిన మధ్యాహ్నభోజనాన్ని మండల స్థాయి అధికారులు రుచిచూసి సంతృప్తి వ్యక్తంచేశారు. తాళ్లూరులోని ఉన్నతపాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో2 పరిశీలించారు. తాళ్లూరులోని వీకే ఉన్నతపాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని అధికారులు రుచిచూసి సంతృప్తి చెందారు. ఈసందర్భంగా విద్యార్థులకు విద్యామిత్ర కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జె.ఇమ్మానియేల్‌రాజు, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు ఎస్.సత్యం, ఇన్‌చార్జ్ ఆర్‌ఐ చంద్రశేఖర్, హెచ్‌ఎం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బొద్దికూరపాడులోని పలుపాఠశాలల్లో బడికి పోదాం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం తల్లికి వందనం నగదు విడుదల చేస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలి

తాళ్లూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నతస్థాయికి చేరుకోవాలని జీసీడీవో హేమలత అన్నారు. గురువారం తాళ్లూరులోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యంతో తయారుచేసిన భోజనాన్ని పరిశీలించారు. సన్నబియ్యంతో తయారుచేసిన భోజనంలో పౌష్టికాహార పదార్థాలు అధికంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో పిన్సిపాల్ పి.సుజిత పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జెండాల ఆవిష్కరణ

పామూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పామూరు మండలంలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించాలని జిల్లా ఇన్‌చార్జి రవీంద్ర మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని దూబగుంట, ఇనిమెర్ల, గ్రామాల్లో పర్యటించి జెండా ఆవిష్కరణలు చేసినట్లు నియోజకవర్గ కోఇన్‌చార్జ్ జేపీ రాజు తెలిపారు. కార్యక్రమాల్లో బక్క రవిమాదిగ, జేమ్స్, ప్రసాద్, మరిదాసు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

MUNICIPALITY, DARSI

E-Procurement Tender Notice

S. No.	Tender Notice No.	Name of the Work	Estimate Amount (Rs.in Lakhs)
1	Works/2025/June/1 to Works/2025/June/4	Darsi Municipality-General Funds-Different Type of Developmental Works at Darsi Municipality	68,11,628.00

Download Start Date & Time : 12/06/2025 11.00 AM
Download End Date & Time : 26/06/2025 04.00 PM
Receipts Bids end Date & Time : 26/06/2025 04.30 PM
PQ Stage Opening Date & Time : 26/06/2025 04.30 PM
For further details visit "www.eprocurement.gov.in
Contact Phone No: 6303620939, 9866182482

Commissioner (FAC),
Darsi Municipality

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పాద్ర రోడ్, వడోదర - 390 007. కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **జూన్ 23, 2025**న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు ఇ-వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఋణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అనంతపూర్ - బళ్ళారి రోడ్	
460462000235	[illegible]
శాఖ పేరు: అనపర్తి	
067762014443	సబ్బెళ్ల ధర్మారెడ్డి
067762015876	[illegible]
శాఖ పేరు: బెండపూడి	
307162001777	ఏనుగుపల్లి మరియమ్మ
శాఖ పేరు: బొమ్మయ్యగారి పల్లె	
284462000477	ఆర్ వెంకటరమణారెడ్డి
శాఖ పేరు: కడప	
067462014218	నారాయణ రెడ్డి అంద్దూరు
శాఖ పేరు: దర్శి	
782962000255	నామతోటి ప్రసన్న
782962000353	పేరంరెడ్డి మల్లికార్జునరెడ్డి
శాఖ పేరు: డోన్	
794962000134	మాదిగ రాజశేఖర్
794962000335	రాగిమను కమలాకర్
శాఖ పేరు: గుడివాడ	
061162006905	చిట్టూరి పాములరావ్
శాఖ పేరు: గుంటూరు	
630762031468	ఉప్పు అరుణ కుమారి
శాఖ పేరు: గుంటూరు - కొత్తపేట	
664962602496	పవన్ కళ్యాణ్ రాగిడి
శాఖ పేరు: ఐ.ఎస్. జగన్నాథపురం	
286662000248	సుంకర అప్పన్న
శాఖ పేరు: [illegible]	
307462000455	[illegible]
307462001253	బీరవల్లి వెంకటరెడ్డి
307462001224	బొక్కల చిన్న అంజమ్మ
శాఖ పేరు: కదిరి	
395462003510	పటాన్ గఫూర్ ఖాన్
395462004242	బి చిన్న బాబునాయక్
శాఖ పేరు: కాకినాడ - సర్పవరం	
247762001905	పైడి రమేష్ కుమార్
శాఖ పేరు: కనిగిరి	
069862016912	ముంగర ఎర్ర నాగయ్య
శాఖ పేరు: [illegible]	
752462000986	బమల రామకృష్ణ
శాఖ పేరు: కొవ్వూరు	
377962002576	తాకూరు కాంతమ్మ
శాఖ పేరు: కర్నూలు - ఎ క్యాంప్	
756762002010	బింగిదొడ్డి రమేష్
శాఖ పేరు: మాచర్ల, ఆంధ్రప్రదేశ్	
377062003538	కుక్కమూడి అశోక్
శాఖ పేరు: మదనపల్లె	
067362036480	కె గౌతం రెడ్డి

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
307562000730	[illegible]
శాఖ పేరు: [illegible]	
788962000112	రాజశేఖర్ జక్కం
శాఖ పేరు: నాయుడుపేట	
069462012198	మొందెం చెంచు సాయి
069462012200	[illegible]
069462012204	అందాలమాల విజయమ్మ
శాఖ పేరు: నంద్యాల	
068862010659	దూదేకుల ఖాసింపీర
068862014404	డి. నదిమ్ వెంకట స్వామి
శాఖ పేరు: నరసన్నపేట	
751962000718	సీది తారకేశ్వర్
శాఖ పేరు: నర్సీపట్నం	
400262004498	బట్ల గంగ గణేష్
400262004533	బట్ల గంగ గణేష్
శాఖ పేరు: నెల్లూరు - స్టోన్ హౌస్ పేట్	
789062000184	గజ్జా నాగేశ్వర రావు
శాఖ పేరు: పలాస	
069962011687	కేశవరావ్ మురిపింటి
శాఖ పేరు: [illegible]	
306562001347	[illegible]
శాఖ పేరు: పార్వతీపురం	
070162016983	[illegible]
శాఖ పేరు: [illegible]	
285862000543	కామాటూరు లక్ష్మీరెడ్డి
శాఖ పేరు: పిఠాపురం	
400862004053	అనమల వీర నాగమణి
400862004058	[illegible]
శాఖ పేరు: [illegible]	
204662000682	పాలగిరి సద్దాం హుస్సేన్
శాఖ పేరు: రైల్వే కోడూరు	
430662002327	[illegible]
శాఖ పేరు: [illegible]	
067662008487	[illegible]
శాఖ పేరు: [illegible]	
400162004333	గుర్రం రాంబాబు
శాఖ పేరు: సత్తెనపల్లి	
285362000577	కాకర్లమూడి నాగేశ్వరరావు
శాఖ పేరు: [illegible]	
253062001256	[illegible]
శాఖ పేరు: [illegible]	
130562007793	సర్రెడ్డి అరుణ్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162007040	రాజమండ్రి ముకుంద ప్రియ
శాఖ పేరు: తుని	
197962013053	గింజల లక్ష్మి
శాఖ పేరు: విజయవాడ - మొగల్రాజపురం	
783062000096	తాడేపల్లి వెంకట ప్రభాకర్
శాఖ పేరు: విజయవాడ - ఏలూరు రోడ్	
180362002864	నందిని చౌదరి యలమంచిలి
శాఖ పేరు: విజయవాడ - వన్‌టౌన్	

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
030362006195	[illegible]
శాఖ పేరు: విశాఖపట్నం - అక్కయ్యపాలెం	
241162000875	యుగేంద్రేశ్వర్ కుదుపూడి
241162000877	యుగేంద్రేశ్వర్ కుదుపూడి
241162001062	శ్రీనివాస శర్మ పేరి
శాఖ పేరు: విజయనగరం	
070262006455	దుప్పాడ సాయి రవి తేజ
శాఖ పేరు: [illegible]	
307262002725	గట్టెం వెంకట రమణ
శాఖ పేరు: గద్వాల్	
092062015948	జక్కిరెడ్డి బాల్ నర్సింహులు
శాఖ పేరు: [illegible]	
752562001905	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631262037091	గంగిరెడ్డి శివ శంకర రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-సంజీవరెడ్డి నగర్	
007562020737	బల్‌రామ్ శివ క్రిష్ణ
007562020743	బల్‌రామ్ శివ క్రిష్ణ
శాఖ పేరు: హైదరాబాద్ - సుచిత్ర క్రాస్ రోడ్స్	
384562002128	[illegible]
శాఖ పేరు: జడ్చర్ల, ఆంధ్రప్రదేశ్	
351462009834	రతలావత్ గోపాల్
శాఖ పేరు: [illegible]	
108562012382	బసంత శివ్ శంకర్ రావ్
శాఖ పేరు: జగిత్యాల	
280862007694	మంతెన శంకరమ్మ
శాఖ పేరు: జనగాం	
070362017588	[illegible]
శాఖ పేరు: [illegible]	
222262000449	[illegible]
222262001746	[illegible]
శాఖ పేరు: కోరుట్ల	
775562000898	[illegible]
శాఖ పేరు: కూకట్‌పల్లి - నిజాంపేట్	
180562003707	బాదం సాయి ప్రతాప్
శాఖ పేరు: నల్గొండ	
059962009791	సిలిగిరెడ్డి సంధ్య
శాఖ పేరు: [illegible]	
321762000344	కొత్తపోతుల వెంకట శివ ప్రసాద్
శాఖ పేరు: [illegible]	
379962004893	[illegible]
శాఖ పేరు: శంషాబాద్	
426662001422	[illegible]
శాఖ పేరు: [illegible]	
794862000096	బొంతు సంజీవరావ్
శాఖ పేరు: ఉప్పల్	
222362000553	[illegible]
శాఖ పేరు: [illegible]	
222462000988	బి రాముడు
222462001224	ఎమ్‌డి సుందర్ షకీర్
శాఖ పేరు: వనపర్తి	
131162024231	గుండు రవికుమార్

తేది: 13.06.2025

ప్రదేశము: అనకాపల్లి, అనంతపురము, అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణ, కర్నూలు, నంద్యాల, ఎన్‌టిఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, వై.యస్.ఆర్. అనంతపూర్, సిసికుంట, చిలకలూరిపేట, గద్వాల్, హైదరాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ, నెల్లూరు, వైజాగ్, వనపర్తి, వరంగల్.

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఉష్ణోగ్రత (అంచనా)

13-6-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	36	28
తెనాలి	36	28
నరసరావుపేట	35	26
బాపట్ల	36	29
రెంటచింతల	36	28
చీరాల	36	29

పంచాయతీల్లో..
పైసలు లేవు

● విడుదల కాని ఆర్థిక సంఘం నిధులు ● నిధుల గండంతో ఆందోళనలో సర్పంచ్‌లు ● రూ.70.52 కోట్లు కోసం నెలలుగా ఎదురుచూపు



రెంటచింతల గ్రామపంచాయతీ కార్యాలయం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పంచాయతీలు వట్టిపోయాయి. నిధుల లేమితో కునారిల్లుతున్నాయి. కనీసం పారిశుధ్య పనులు నిర్వహించలేని దుస్థితి పల్లెల్లో నెలకొంది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు నేటి వరకు పంచాయతీల ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయలేదు. నెలల తరబడి పాలక వర్గాలు ఆయా నిధుల కోసం ఎదురు చూస్తున్నాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లోని పంచాయతీలకు రూ.70.52 కోట్లు విడుదల చేయాలని సర్పంచ్ సంఘాల నేతలు పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శిని ఇటీవల కలసి వినతిపత్రం కూడా అందజేశారు. అయినా ఇంతవరకు నిధులు విడుదల కాలేదు. పంచాయతీలకు కేంద్రం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది. ఆర్థిక సంఘం నిధులను పంచాయతీ ఖాతాలకు నేరుగా జమ చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తొలుత కూటమి ప్రభుత్వం అమలు చేసింది. పంచాయతీలకు నవంబరులో రూ.70.04 కోట్లు విడుదల చేసి ఇచ్చిన హామీని నెలబెట్టుకుంది. ఇక ఇదే రీతిన నిధులు వస్తాయని సర్పంచ్‌లు ఆశించారు. అయితే వారి సంతోషం ఎక్కువ కాలం నిలువలేదు. రెండో విడత ఆర్థిక సంఘం నిధులు రూ.70.52 కోట్లను మూడు నెలల క్రితం విడుదల చేసింది. పల్నాడు జిల్లాకు రూ.30.78 కోట్లు, బాపట్ల జిల్లాకు రూ.23.35 కోట్లు, గుంటూరు జిల్లాకు రూ.16.39 కోట్లు పంచాయతీల బ్యాంకు ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయాల్సి ఉన్నా ఆ ఊసే మరించింది.

నిధులు విడుదలతోనే వెసులుబాటు

వర్షాకాలం మొదలైంది. అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశాలు మెండుగా ఉన్నాయన్న హెచ్చరికలున్నాయి. ఈ పరిస్థితుల్లో గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుదలపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అయితే నిధులు లేక ఎటువంటి పనులు చేయలని పరిస్థితుల్లో పంచాయతీ పాలకవర్గాలు ఉన్నాయి. నిధులు విడుదల చేస్తే ఓడీఎఫ్ నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులు రహదారులు వంటి పనులకు వెసులుబాటు ఉంటుందని సర్పంచ్‌లు తెలుపుతున్నారు.

కట్టుకోమన్నా.. కదలరు


గుంటూరు సమీపంలోని పేరేచర్ల లేఅవుట్లో పునాదుల దశలోనే ఆగిపోయిన ఇళ్లు

గుంటూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఒకప్పటి జగనన్న కాలనీలు, ప్రస్తుతం పీఎంఏవై ఎన్టీఆర్ నగర్లుగా మారాయి. గత ప్రభుత్వం ఇళ్లు కట్టించి ఇస్తామన డంతో వేలల్లో లబ్ధిదారులు ముందుకు వచ్చారు. అయితే నాటి ప్రభుత్వం స్థలం ఇస్తాం.. ఇల్లు కట్టుకోమనడంతో లబ్ధిదా రులు ఆసక్తి చూపలేదు. దీంతో చాలావ రకు ఇళ్ల నిర్మాణాలు మొండిగోడలకే పరిమితమయ్యాయి. నిధులు లేక, ప్రభుత్వం నుంచి సక్రమంగా బిల్లులు రాకపోవడంతో చాలామంది పనులను అసలే ప్రారంభించలేదు. ఈ పరిస్థితు ల్లో ఆగిపోయిన ఇళ్ల నిర్మాణానికి కూట మి ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మార్చిలో అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. దీంతో ఆగిపోయిన ఇళ్ల పనులు తిరిగి ప్రారంభమవుతాయని అందరూ భావించారు. కానీ ప్రభుత్వం అదనపు సహాయం అందించినా లబ్ధిదా రుల నుంచి ఒక్క అడుగు కూడా ముం దుకు పడడంలేదు. గుంటూరు జిల్లా వరకు చూస్తే డిసెంబరు 10 నాటికి నిర్మాణ దశలో ఉన్న ఇళ్లలో 14,112 మందికి సహాయం మంజూరు చేసింది. జిల్లాలోని 6,530 మంది ఎస్సీ, 6,369 మంది బీసీలకు రూ.50 వేలు, 1,213 మంది ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున అదనపు సహాయాన్ని మంజూరు చేసిం ది. మొత్తం 14,112 మందికి 1200 మంది మాత్రమే అదనపు సహాయాన్ని పొందారు. పల్నాడు జిల్లాలో 14,106మందికి రూ.75.99 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. బాపట్ల జిల్లాలో 13,178 మందికి అదనపు సహాయాన్ని కేటాయించారు. ప్రభుత్వం అదనపు సహాయం ప్రకటించి ఇప్పటికి 3 నెలలు అవుతున్నా 2,600 మంది మాత్రమే తొలివిడత సహాయం పొందారు. కాగా వారిలో 300 మంది మాత్రమే ఇళ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టారు.



జిల్లా	మంజూరు	పూర్తి	వివిధ దశల్లో	ప్రారంభించనవి
గుంటూరు	1,00,540	24,291	41,320	34,929
పల్నాడు	61,519	19,338	22,228	19,953
బాపట్ల	50,415	16,370	15,708	18,337

● **సహాయం ఇస్తున్నా స్పందన కరువు**

గత ముఖ్యమంత్రి పేదలకు ఇళ్లు కట్టిస్తానని చెప్పి జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పీఎంఏవై, ఇతర స్కీముల ద్వారా వచ్చే రూ.1.80 లక్షలు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇచ్చిందిలేదు. ఆ నగదు ఇళ్లు కట్టుకునేందుకు సరిపోక అప్పులు తెచ్చుకుని నిర్మాణం కొనసాగించారు. కానీ అవీ చాలక చివరికి ఇళ్ల నిర్మాణం ఆపేసుకున్నారు. అలాంటివారికోసం కూటమి ప్రభుత్వం అదనపు సహాయాన్ని ప్రకటించింది. కానీ పనులు పూర్తి చేసుకునేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు.

● **మౌలిక సదుపాయాల లేమే కారణమా?**

గత వైసీపీ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పట్టాల పేరుతో పట్టణాల్లో సెంటు, గ్రామాల్లో సెంటున్నర చొప్పున స్థలాలు ఇచ్చింది. అలా ఇచ్చిన స్థలాల్లో మెజారిటీ స్థలాలు జనావాసాలకు దూరంగా, లోతట్టు ప్రాంతాల్లో ఇచ్చింది. దీంతో అక్కడ మౌలిక సదుపాయాల సమస్య తీవ్రంగా ఉంది. వర్షాకాలం వస్తే మోకాలి లోతు బురదలో కాలనీలు కూరుకుపోతున్నాయి. అడుగు తీసి అడుగు వేయడమే దుర్భరంగా మారిపోతోంది. దీంతో చాలామంది ఆ స్థలాల్లో ఇళ్లు కట్టుకునేందుకు సుముఖంగా లేరు.

- ఎన్టీఆర్‌నగర్ ఇళ్లపై కనిపించని స్పందన
- అదనపు నిధులు ఇచ్చినా మొదలు పెట్టని వైనం
- మూడు జిల్లాలో 41,396 మందికి అదనపు సహాయం
- ఇప్పటి వరకు ముందుకు వచ్చింది 5 వేల మంది లోపే

సాగర్ కాల్వల మరమ్మతులకు
రూ.3 కోట్లు



చిరువ్యాపారులకు తోపుడు బండ్లను అందిస్తున్న మంత్రి గొట్టిపాటి

v ముప్పవరంలో రూ.3 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం
v పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి

పంగులూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలోని సాగర్ కాల్వలను రూ.3 కోట్లతో మరమ్మతులు చేపట్టామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరంలో రూ.20 లక్షల ఉపాధి నిధులతో బీసీ కాలనీ నుంచి ఎస్సీ కాలనీ వరకు నిర్మించిన సీసీ రోడ్డు, సైడ్ డ్రెయిన్లను మంత్రి స్థానికులతో కలసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని, పూడిక, చిల్ల చెట్లతో సాగర్ కాల్వలు పూడుకు పోయాయన్నారు. చివరి భూములకు సాగర్ జలాలు చేరేలా మేజర్లు, మైనర్ కాల్వలకు మరమ్మతులు చేయించామన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మండలంలో ప్రధాన కూడలిగా ఉన్న ముప్పవరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రూ.3 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మిస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిరువ్యాపారులు 16 మందికి తోపుడు బండ్లను అందజేశారు. పంగులూరు, కొరిశపాడు, అద్దంకి మండలాల పరిధిలోని 126 మందికి రూ.96 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, కె.వి.సుబ్బారావు, బాలిన రామసుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, వరపర్ల సుబ్బారావు, చింత ల సహదేవుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలను అందజేస్తున్న వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ఆహార భద్రత దిశగా...
పరిశోధనలు చేపట్టాలి

●లాంఫాంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

లాంఫాం(తాడికొండ), జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఆహార భద్రత దిశగా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేపట్టి అత్యుత్తమమైన రకాలను కనిపెట్టాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఆచార్య ఎన్.జీ.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా లాంఫాంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆడిటోరియంలో గురువారం వేడుకలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే దిశగా ఆలోచనలు చేపట్టాలన్నారు. ఎగుమతులకు అనుకూలమైన రకాలకు, సాంకేతికతను రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్పెషల్ చీఫ్ సెక్రటరి బీ.రాజశేఖర్ మాట్లాడుతూ హరిత విప్లవం ఆధారితంగా రూపొందించిన సాంకేతికతపై ప్రస్తుత వ్యవసాయం ఆధారపడి ఉందని తెలిపారు. దాని నుంచి బయటకు వచ్చి పర్యావరణ సూత్రాలను ఉపయోగించి, అధిక దిగుబడిని సాధించే దిశగా పరిశోధనలు సాగాలని సూచించారు. వ్యవసాయశాఖ డైరెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ అనేక ఆటుపోట్లు తట్టుకుని 62 ఏళ్లుగా దేశంలో ఒక మంచి నాణ్యమైన విద్యని, పరిశోధన ఫలితాలను అందించే విశ్వవిద్యాలయంగా నిలబడిందన్నారు. 24 మంది ఉత్తమ రైతులకు, 16 మంది శాస్త్రవేత్తలకు అవార్డులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో వీసీ డాక్టర్ ఆర్. శారద జయలక్ష్మీదేవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లికి వందనం..
5.94 లక్షల మందికి

మూడు జిల్లాలకు రూ.891.46 కోట్లు విడుదల



(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

సూపర్ సిక్స్‌లో కీలక పథకం తల్లికి వందనం. ఈ పథకం అమలు కాదంటూ వైసీపీ చేసిన తప్పుడు ప్రచారానికి కూటమి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేస్తామని తల్లులకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలలు తెరిచిన మొదటి రోజే తల్లికి వందనం అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఆచరణలో నిరూపించుకుంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో 5,94,313 మంది విద్యార్థులను అర్హులుగా ప్రకటించి 891,46,95,000 నగదును విడుదల చేసింది. తల్లులు 3,86,657 మంది పథకం కింద లబ్ధిపొందుతున్నారని అధికారులు ప్రకటించారు. కాగా పాఠశాల, మరుగుదొడ్ల నిర్వహణ నిధికి, రూ.2000 మినహాయించి మిగిలిన రూ.13000 తల్లుల బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వం విడుదల చేసింది. అయితే గురువారం రాత్రి వరకు డబ్బు జమ కాలేదని పలువురు తెలిపారు. శుక్రవారం అర్హులకు జమ అవుతుందని అధికారులు చెప్తున్నారు.

జిల్లాల వారీగా లబ్ధిదారుల సంఖ్య ఇలా ఉంది

జిలా	విద్యార్థులు	మొత్తం
పల్నాడు	2,47,393	371,08,95,000
బాపట్ల	1,45,009	217,51,35,000
గుంటూరు	2,01,911	302,86,65,000

బడిబాటలో..
అడుగులు

జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు గురువారం పునఃప్రారంభం అయ్యాయి. విద్యార్థులతో అంతా సందడి వాతావరణం నెలకొంది. కొత్త తరగతుల్లోకి సరికొత్త ఆలోచనలతో విద్యార్థులు అడుగుపెట్టారు. కొత్తగా పాఠశాలల్లో తమ చిన్నారులను చేర్పించేందుకు తల్లిదండ్రులు బడి బాట పట్టారు. అలాగే ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాలకు ప్రమోషన్ పొందిన విద్యార్థులూ అడ్మిషన్లు తీసుకున్నారు.

-బాపట్ల(ఆంధ్రజ్యోతి)



కూటమి.. కోలాహలం

●జిల్లా అంతటా శ్రేణుల సందడి ● ఘనంగా ఏడాది పాలనా సంబరాలు ● పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్.. కార్యక్రమాలు ● విమాన దుర్ఘటనతో మధ్యాహ్నం నుంచి ఆగిన వేడుకలు



చీరాల : మహిళా సంఘాలకు రుణంగా అందించిన రూ.3.78 కోట్ల చెక్కుతో ఎమ్మెల్యే కొండయ్య

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కూటమి ప్రజాప్రతినిధులు, నేతలు, శ్రేణుల్లో కోలాహలం నెలకొంది. ఏడాది పాలన ఉత్సవాలను జిల్లా అంతటా గురువారం అట్టహాసంగా జరిగాయి. ఏడాది పాలనలో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ రాబోయే నాలుగేళ్ల వ్యవధిలో చేయబోయే పనులకు హామీ ఇస్తూ ఏడాది పాలనా ఉత్సవాలను ఘనంగా జరిపారు. నేతల ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆయా నియోజకవర్గాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణాల్లో ప్రదర్శనలు చేశారు. కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



టీడీపీ బాపట్ల కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

నేతలు, కార్యకర్తలు, ప్రధానంగా మహిళలు, యువత సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పాలనతో నూతన ఒరవడిని తీసుకొచ్చారని నేతలు కొనియాడారు. కాగా గురువారం మధ్యాహ్నం భారీగా కార్యక్రమాలు చేయాలని నేతలు నిర్ణయించుకోగా అహ్మదాబాద్‌లో విమాన దుర్ఘటన నేపథ్యంలో కార్యక్రమాల్ని వాయిదా వేసుకున్నారు. గురు, శుక్రవా రాలు సంతాపదినాలుగా ప్రభుత్వం ప్రకటించడంతో విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించరాదని కూటమి పార్టీలు భావించాయి. బాపట్లలోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఏడాది పాలన ఉత్సవాలను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శ్రేణులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని చీరాలలో ఎమ్మెల్యే కొండయ్య భారీ ర్యాలీ నిర్వహించారు. పర్చూరు, అద్దంకి, వేమూరు, రేపల్లె నియోజకవర్గాల్లో కూటమి పార్టీల నేతలు, ఏడాది పాలనా ఉత్సవాలను భారీగా జరుపుకున్నారు.

ఆటిజం కేంద్రాలకు నిధులు

అద్దంకి, చీరాల, బాపట్ల, రేపల్లెలో ఏర్పాటు

స్థల పరిశీలనలో జిల్లా ఐఈ కో ఆర్డినేటర్ జ్యోత్స్న

అద్దంకి టౌన్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో నాలుగు ఆటిజం కేంద్రాలు నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఐఈ కో ఆర్డినేటర్ ఎం.జ్యోత్స్న తెలిపారు. అద్దంకిలోని కాకానిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఆటిజం కేంద్రం నిర్మాణానికి స్థలాన్ని గురువారం పరిశీలించారు. తిమ్మాయపాలెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను ఎంఈవో బూదాటి సుధాకరరావుతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అద్దంకి, చీరాల, బాపట్ల, రేపల్లె మున్సిపాలిటీలలో ఆటిజం కేంద్రాలు నిర్మిస్తామన్నారు. ఒక్కొక్క కేంద్రానికి రూ.27.75 లక్షలు మంజూరయ్యాయన్నారు. వైద్య నిపుణుల పర్యవేక్షణలో పిల్లల్లో ఆటిజం తీవ్రతను తగ్గించి సాధారణ విద్యార్థులతో వారు మమేకమయ్యేలా శిక్షణ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గంగాధర్, శ్రీనివాసరావు, ఐఈఆర్‌టీలు కొంగల శ్రీనివాసు, పాలపర్తి యోనా, సీఆర్‌పీలు రామకృష్ణ, రమేష్ ఉన్నారు.


కాకానిపాలెంలో ఆటిజం కేంద్రం నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఐఈ కో ఆర్డినేటర్ జ్యోత్స్న

శ్రీ గౌతమి
జూనియర్ కాలేజిలు
గర్ల్స్ జూనియర్ కాలేజి
హైస్కూల్స్
చీరాల - ఇంకొల్లు | సెల్: 9440121723
JEE, NEET, EAPCETలకు ప్రత్యేక శిక్షణ
(M.P.C., Bi.P.C, C.E.C)
IIT - NEET Foundation Programme
(6th to 10th)
బాల, బాలికలకు వేర్వేరు నూతన హాస్టల్ వసతి

అవీ.. ఇవీ



శివాలయంలో పూజలలో పాల్గొన్న తహసీల్దార్ రవి నాయక్

అంగరంగ వైభవంగా పార్వతీమల్లేశ్వర స్వామి కల్యాణం

బల్లికురవ. జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిన అంబడిపూడి గ్రామంలో గురువారం పార్వతీమల్లేశ్వర స్వామి దేవాలయంలో శివ కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయ వార్షికవేడుకలలో భాగంగా కల్యాణం నిర్వహించారు. దేవాలయ పూజారి పేటేటి లక్ష్మయ్య ఈసందర్భంగా పార్వతీమల్లేశ్వర స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించారు. ఆనంతరం ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. తదుపరి కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బల్లికురవ తహసీల్దార్ రవి నాయక్, డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్‌లు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



విద్యుత్ ఉప కేంద్రానికి స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

పంగులూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పు కొప్పెరపాడు, తక్కెళ్లపాడు గ్రామాల మధ్య విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటుకు అధికారులు గురువారం స్థల పరిశీలన చేశారు. గ్రామాలలో లో ఓల్టేజ్ సమస్యను అధిగమించి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు రెండు గ్రామాల మధ్య 33 బై 11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించిందని డీఈ దామోదర్ తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ సహకారంతో మంజూరయిన ఈఉప కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించేందుకు చర్యలు చేపడుతున్నామని డీఈ తెలిపారు. మండల తహసీల్దార్ సింగారావుతో కలసి సర్వే నెంబరు 299లో స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ గోరంట్ల అనిల్‌కుమార్, మండల సర్వేయర్ బండి సురేష్, వీఆర్వో సుధాకర్, సర్వేయర్ ఎలీషా తదితరులు పాల్గొన్నారు.



పూనూరులో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో సీడీపీవో సుభద్రతో టీడీపీ నాయకులు

పిల్లలను బడికి పంపించాలి

యద్దనపూడి,(మార్టూరు)జూన్12 (ఆంధ్రజ్యోతి):పిల్లలను బడికి పంపించడం ద్వారా వారు శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటారని ఐసీడీఎస్ పర్చూరు సీడీపీవో సుభద్ర అన్నారు. గురువారం యద్దనపూడి మండలంలోని ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. టీడీపీ నాయకులు బోయపాటి సాంబ శి వరావు,జి ప్రభాకరరావు,వి. వెంకటేశ్వరరావు తదితరులతో చిన్న పిల్లలను ఒడిలో కూర్చొబెట్టుకుని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో అంగనవాడీ సూపర్ వైజరు సుజాత, కార్యకర్తలు రత్నకుమారి,కోటేశ్వరమ్మ,వసంతలక్ష్మీ,రమాదేవి,నవమ్మ తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా మార్టూరు మండలంలో ద్రోణాదుల గ్రామంలో సూపర్ వైజరు పద్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో సీడీపీవో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పెంటేల శ్రీను పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంతో సుఖ శాంతులు

చీరాలలో ఘనంగా కూటమి ప్రభుత్వం ఏడాది వేడుకలు

పొదుపు సంఘాల మహిళలకు రూ. 3.78 కోట్ల చెక్కుల పంపిణీ

ఎనిమిది ఆటోలు, మునిసిపల్ కార్మికులకు యూనిఫామ్ అందజేత



పొదుపు సంఘాల మహిళలకు చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని, అభివృద్ధే పరమావధిగా ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కొండయ్య అన్నారు. నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్‌మహేంద్రనాధ్‌తో కలిసి గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాల మహిళలకు రూ.3.78కోట్ల రుణానికి సంబంధించిన చెక్కులు పంపిణీ చేశారు. అలాగే ఎనిమిది ఎలక్ట్రికల్ ఆటోలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్‌లు గోపీకృష్ణ, పార్వతి, మునిసిపల్ కమిషనర్ రషీద్, డీఈ రఘురామ్, తదితర కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పర్చూరులో సీసీ రోడ్ల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కూటమి నేతలు

అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

శిలాఫలాలను ప్రారంభించిన కూటమి నేతలు

పర్చూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి, సంక్షేమం ప్రజా కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పలువురు కూటమి నేతలు అన్నారు. పర్చూరులో రూ.4.87 కోట్లతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్ల శిలాఫలకాలను తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షులు షేక్.షంషుద్దీన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తిచేసుకున్న నేపథ్యంలో స్థానిక బొమ్మల సెంటర్‌లో నేతలు కేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యుమ్న కుమార్, పీఆర్ డీఈ ఆదినారాయణ, జేఈ శ్రీనివాసరావు, ఈవోఆర్డీ కొసనా సత్యనారాయణ, కార్యదర్శి మస్తాన్‌రావు, నాయకులు కొల్లా శివరాంప్రసాద్, తంగెళ్ల మల్లిఖార్జునరావు, తులసి శ్రీనివాసరావు, పఠాన్ సమీర్, విన్నకోట సతీష్, శ్రీరాం వెంకటసుబ్బారావు, షేక్.ఖాజావలి, జగదీష్, షేక్.సైదా, చిన్నోడు, కొరిటాల సురేష్, హైటెక్ సుభానీ, దరియా, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లులో..

ఇంకొల్లు : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసింది కూటమి ప్రభుత్వమేనని ఇంకొల్లు మండల పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు అన్నారు.కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంకొల్లు టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేశారు. నాయుడు హనుమంతరావు, మార్క్, పాలేరు రామకృష్ణ, కరి శ్రీను,పంగులూరి హనుమయ్య, అనంతలక్ష్మీ, నాగేంద్రం, రమేష్, వెంకట్రావు, కరి వీరాంజనేయులు పాల్గొన్నారు.



ఇంకొల్లులో కేక్‌కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

మార్టూరులో టీడీపీ నేతల సంబరాలు



మార్టూరు పార్టీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు

మార్టూరు, జూన్12 (ఆంధ్రజ్యోతి): పర్చూరు ఎమ్మెల్యేగా ఏలూరి సాంబశివరావు ఏడాది పాలన పూర్తి చేసుకోవడంపై మండల టీడీపీ నాయకులు గురువారం సాయంత్రం మార్టూరులోని పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు తొలుత స్వర్గీయ ఎన్‌టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.తరువాత కేక్ ను కట్ చేశారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి హరిబాబు, కమ్మ శివనాగేశ్వరరావు, తాటి నాగేశ్వరరావు, కాకోలు వెంకటేశ్వర్లు, అడుసుమల్లి శ్రీనివాసరావు,తేలప్రోలు సాంబశివరావు,జాష్టి సాంబశివరావు, జంపని శ్రీను, గొట్టిపాటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సజ్జాపురంలో రహదారి ప్రారంభం



రహదారి ప్రారంభం
శిలాఫలకం ఆవిష్కరణలో మంత్రి గొట్టిపాటి, నేతలు

సంతమాగులూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సజ్జాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన రహదారిని మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటి వరకు రూ. 20 లక్షలతో సీసీ రోడ్లను నిర్మించామన్నారు. అలాగే సాగర్ మేజర్, మైనర్ కాలువలు రిపేర్ల కింద రూ. 31లక్షల నిధులు మంజూరు చేశానని తెలిపారు. సూపర్ సిక్స్‌లో భాగంగా పథకాలాన్ని ప్రజలకు అందేలా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

సామూహిక అక్షరాభ్యాసం

స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు సంతమాగులూరు కార్యాలయంలో గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరయిన ఏఎంసీ చైర్మన్ రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్యకు నిలయాలుగా మారాలని, పిల్లల విద్య, వారి పోషణకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. సీడీపీవో డి.సుధ మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు దోహదపడతాయని అన్నారు.కార్యక్రమంలో సంతమాగులూరు మండలం ఎమ్మార్వో రవి బాబు ,ఎంఈవో కోటేశ్వరరావు, ఏపీఎం హనుమంతరావు , బాపట్ల జిల్లా టీడీపీ మహిళా నాయకురాలు సుజాత, ఎంపీపీ యలమంద హాజరయ్యారు.

బాల్యం నుంచే సన్మార్గం వైపు అడుగులు

వేటపాలెం(చీరాల), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : బాల్యం నుంచే సన్మార్గంలో అడుగులు వేయడం వలన ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో ఝాన్సీ అన్నారు. గురువారం వేటపాలెం పట్టభద్రులు సంఘం ఆధ్వర్యంలో జీవీకేసీఎం ఫర్ సేవా కేంద్రంలో 30 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సూపర్‌వైజర్ పుష్పవల్లి, రిటైర్డ్ ఆర్‌జేడీ ప్రయాగరావు, ప్రతి వెంకట సుబ్బారావు, బట్ట మోహన్‌రావు, నాగాంజనేయులు, జ్యోతి, శరత్‌బాబు, అంగన్వాడీ కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు అంగన్‌వాడీ బడిలో పోషకాహారంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామని తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీడీపీవో సులోచనారాణి పేర్కొన్నారు.మండలంలోని దుద్దుకూరు అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం సామూహిక అక్షరాభాసం నిర్వహించారు.

చికిత్స పొందుతూ బాలుడు మృతి

అద్దంకి,జూన్12(ఆంధ్రజ్యోతి): ఫిట్స్‌తో ఇంటి ముందు పడిపోయిన బాలుడు అంగలకుర్తి చరణ్‌ఆదిత్య(3) ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని చెర్వుకొమ్ముపాలెంకు చెందిన చరణ్ ఆదిత్య ఈ నెల 10 వతేదీ ఇంటి ముందు ఫిట్స్‌తో పడిపోయాడు. అద్దంకిలోని ప్రయివేట్ వైద్యశాలకు తరలించి అనంతరం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. గురువారం కేసు నమోదు చేసినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.



వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు నుంచి అవార్డు అందుకుంటున్న ఉత్తమ రైతు లక్ష్మీనారాయణ

లక్ష్మీనారాయణకు ఉత్తమ రైతు పురస్కార్

తిమిడితపాడు/పర్చూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) :ఉత్తమ రైతు పురస్కార్ అవార్డుకు కారంచేడు మండలంలోని తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన బోడావుల లక్ష్మీనారాయణ ఎంపికయ్యారు. గురువారం లాం ఫామ్‌లో జరిగిన అచార్య ఎన్‌జీ రంగా 62వ ఫౌండేషన్ డే సందర్భంగా నిర్వహించిన అవార్డుల పురస్కార కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా ఉత్తమ రైతు అవార్డును అందుకున్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్, వ్యవసాయ కమిషనర్ ఢిల్లీరావు, వీసీ శారదాజయలక్ష్మి, డీఆర్‌వీపీ సత్యన్నారాయణ, డీనఆఫ్ అగ్రికల్చర్, ప్రసాద్, శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

టీచర్‌ను పాఠశాలలోకి అనుమతించని యాజమాన్యం

● పాఠశాల యాజమాన్యంపై ఏపీ టీచర్స్ గిల్డ్ ఫిర్యాదు



పాఠశాల బయట వేచిఉన్న తెలుగు టీచర్ పద్మావతమ్మ

చెరుకూరు(పర్చూరు), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) పాఠశాలలోకి ఉపాధ్యాయురాలిని అనుమతించకపోవటంతో యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా విద్యాశాఖకు ఫిర్యాదు చేసింది. పర్చూరు మండలం చెరుకూరు ఆంధ్రకేసరి మెమోరియల్ రెసిడెన్సి ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు పండిట్ కె.పద్మావతమ్మను గురువారం పాఠశాల పునఃప్రారంభం రోజు అనుమతించలేదు. దీంతో ఆర్జేడీ బి.లింగేశ్వర్ రెడ్డి, బాపట్ల డీఈవో పురుషోత్తంకు ఫిర్యాదు చేశారు. యాజమాన్యం గత 17 నెలల నుంచి వాలంటరీ రిటైర్మెంట్ ఇవ్వమని ఒత్తిడి చేస్తున్నట్లు వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.



అద్దంకి పట్టణంలోని దామావారిపాలెం వద్ద నామ్ రోడ్డులో ఎన్‌టీఆర్ నగర్‌గా ఏర్పాటు చేసిన బోర్డు

నామ్ రోడ్డులో నేమ్ బోర్డు ఏర్పాటులో తికమక

● స్థానికుల అభ్యంతరం

అద్దంకి,జూన్12(ఆంధ్రజ్యోతి): ఆయా ప్రాంతాలను సులువు గా గుర్తించేందుకు రోడ్ల వెంబడి ఆయా గ్రామాలు, ప్రాంతాల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేస్తుంటారు. అయితే నామ్ రోడ్డులో అద్దంకి పట్టణంలోని దామావారిపాలెం వద్ద ఎన్‌టీఆర్ నగర్‌గా బోర్డు ఏర్పాటు చేశారు.దీనిపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇలా బోర్డు ఏర్పాటు చేయటం వద్ద ఒకింత అయోమయానికి గురయ్యే అవకాశం ఉంటుందని పలువురు అభి ప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ బోర్డు ను మార్పు చేసి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

హైవేలో భూములు కోల్పోయిన వారికి అండగా ఉంటాం

● ఎమ్మెల్యే కొండయ్య

● రూ.1.15 కోట్ల చెక్కుల పంపిణీ

చీరాల, జూన్ 12 (ఆంధ్రజ్యోతి : వాడరేవు - పిడుగుర్లా నూతన జాతీయ రహదారిలో భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే కొండయ్య పేర్కొన్నారు. భూములు కోల్పోయిన 52మంది రైతులకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రూ.1.15 కోట్లు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దాదాపుగా అర్హులకు పరిహారం అందించినట్లు చెప్పారు. జమ జరగని వారు నేరుగా సంప్రదించి పరిహారం పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు. తహసీల్దార్ గోపీకృష్ణ, తదితర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



ఎనిమిది మందిపై బైండోవర్ కేసులు

బల్లికురవ. జూన్ 12 (ఆంధ్రజ్యోతి):మండలంలోని కొణిదెన గ్రామానికి చెందిన రెండు కుటుంబాల వారు తరచూ ఘర్షణలకు పాల్పడుతున్నారు. పోలీస్‌స్టేషన్‌లో కౌంటర్ ఫిర్యాదులు చేసుకుంటున్నారు. దీంతో ఎస్‌ఐ నాగరాజు రెండు కుటుంబాల వారికి కౌన్సెలింగ్ చేసి ఎలాంటి ఘర్షణలకు పాల్పడినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం రెండు కుటుంబాలకు చెందిన ఎనిమిది మందిపై తహసీల్దార్ రవి నాయక్ సమక్షంలో పోలీసులు బైండోవర్ చేశారు.

భక్తి శ్రద్ధలతో హనుమాన్ సాయికి పూజలు

ఏరువాక పౌర్ణమి అనంతరం మొదటి గురువారం సందర్భంగా మండలంలోని నక్కబొక్కలపాడు హనుమాన్ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు హారతులు, అభిషేకాలు జరిగాయి. అన్నదానం నిర్వహించారు.

మార్టూరు వ్యవసాయ అధికారిగా లావణ్య

మార్టూరు,జూన్12(ఆంధ్రజ్యోతి):మండల వ్యవసాయ అధికారిగా రామినేని లావణ్య గురువారం మార్టూరులోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆమె సంతమాగులూరు మండలం నుంచి బదిలీపై మార్టూరు వచ్చారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

ఇంకొల్లు,జూన్ 11,(ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లు నూతన తహసీల్దారుగా ఏవీఎస్ శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు.నాగులుప్పలపాడులో రీసర్వే డీటీగా పనిచేస్తున్న శ్రీనివాస్ ఉద్యోగోన్నతిపై ఇంకొల్లుకు వచ్చారు.ఇప్పటివరకు తహసీల్దారుగా పని చేసిన వెంకటరత్నం ఉద్యోగోన్నతిపై బాపట్లకు బదిలీ అయ్యారు.

నవ వధువు అదృశ్యంపై కేసు నమోదు

కావూరివారిపాలెం((చీరాల), జూన్ 12 (ఆంధ్రజ్యోతి : నవ వధువు అదృశ్యంపై ఈపూరుపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పాత కావూరివారిపాలెంకు చెందిన యువతికి ఇటీవల వివాహమైంది. ఈక్రమంలో బుధవారం 16రోజుల పండుగకు వచ్చిన ఆమె అర్ధరాత్రి నుంచి కనిపించడం లేదు. ఈమేరకు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాతి ముఖ మండప నిర్మాణానికి విరాళం

అద్దంకి,జూన్12(ఆంధ్రజ్యోతి): శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం రాతి ముఖ మండప నిర్మాణానికి ఒంగోలు మంగమూరు రోడ్డులోని ఏ ఉదయ్‌కుమార్ రూ.1,00,116లు గురువారం అందజేసినట్లు ఈవో తిమ్మానాయుడు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పాద్ర రోడ్, వడోదర - 390 007. కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో జూన్ 23, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / ఇ-వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.


రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అనంతపూర్ - బళ్లారి రోడ్	
460462000235	[illegible]
శాఖ పేరు: [illegible]	
067762014443	సబ్బెల్ల ధర్మారెడ్డి
067762015876	[illegible]
శాఖ పేరు: [illegible]	
307162001777	ఏనుగుపల్లి మరియమ్మ
శాఖ పేరు: బొమ్మయ్యగారి పల్లె	
284462000477	ఆర్ వెంకటరమణారెడ్డి
శాఖ పేరు: కడప	
067462014218	నారాయణ రెడ్డి అందూరు
శాఖ పేరు: దర్శి	
782962000255	నామతోటి ప్రసన్న
782962000353	వీరంరెడ్డి మల్లికార్జునరెడ్డి
శాఖ పేరు: డోన్	
794962000134	మాదిగ రాజశేఖర్
794962000335	రాగిమను కమలాకర్
శాఖ పేరు: గుడివాడ	
061162006905	చిట్టూరి పాములరావ్
శాఖ పేరు: గుంటూరు	
630762031468	ఉప్పు అరుణ కుమారి
శాఖ పేరు: గుంటూరు - కొత్తపేట	
664962602496	పవన్ కళ్యాణ్ రాగిడి
శాఖ పేరు: ఐ.ఎస్. జగన్నాథపురం	
286662000248	సుంకర అప్పన్న
శాఖ పేరు: [illegible]	
307462000455	[illegible]
307462001253	[illegible] వెంకటరెడ్డి
307462001224	బొక్కల చిన్న అంజమ్మ
శాఖ పేరు: కదిరి	
395462003510	పఠాన్ గఫూర్ ఖాన్
395462004242	బి చిన్న బాబునాయక్
శాఖ పేరు: కాకినాడ - సర్పవరం	
247762001905	సైడి రమేష్ కుమార్
శాఖ పేరు: కనిగిరి	
069862016912	ముంగర ఎర్ర నాగయ్య
శాఖ పేరు: [illegible]	
752462000986	[illegible] రామకృష్ణ
శాఖ పేరు: కొవ్వూరు	
377962002576	[illegible] కాంతమ్మ
శాఖ పేరు: కర్నూలు - ఎ క్యాంప్	
756762002010	[illegible] రమేష్
శాఖ పేరు: మాచర్ల, ఆంధ్రప్రదేశ్	
377062003538	కుక్కమూడి అశోక్
శాఖ పేరు: మదనపల్లె	
067362036480	కె గౌతం రెడ్డి


రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
307562000730	[illegible]
శాఖ పేరు: [illegible]	
788962000112	రాజశేఖర్ జక్కం
శాఖ పేరు: నాయుడుపేట	
069462012198	మొండెం చెంచు సాయి
069462012200	గంధం [illegible]
069462012204	అందాలమాల విజయమ్మ
శాఖ పేరు: నంద్యాల	
068862010659	దూదేకుల ఖాసీంపీర
068862014404	డి. నడిపి వెంకట స్వామి
శాఖ పేరు: నరసన్నపేట	
751962000718	సీది తారకేశ్వర్
శాఖ పేరు: నర్సీపట్నం	
400262004498	బట్ల గంగ గణేష్
400262004533	బట్ల గంగ గణేష్
శాఖ పేరు: నెల్లూరు - స్టోన్ హౌస్ పేట్	
789062000184	గల్లా నాగేశ్వర రావు
శాఖ పేరు: [illegible]	
069962011687	కేశవరావ్ మురిపింటి
శాఖ పేరు: [illegible]	
306562001347	[illegible]
శాఖ పేరు: [illegible]	
070162016983	[illegible]
శాఖ పేరు: [illegible]	
285862000543	కాకూటూరు లక్ష్మిరెడ్డి
శాఖ పేరు: పిఠాపురం	
400862004053	అనుముల వీర నాగమణి
400862004058	[illegible]
శాఖ పేరు: [illegible]	
204662000682	పాలగిరి సద్దాం హుసేన్
శాఖ పేరు: [illegible]	
430662002327	[illegible]
శాఖ పేరు: రాజంపేట	
067662008487	[illegible]
శాఖ పేరు: [illegible]	
400162004333	గుర్రం రాంబాబు
శాఖ పేరు: [illegible]	
285362000577	భాతర్లమూడి నాగేశ్వరరావు
శాఖ పేరు: [illegible]	
253062001256	[illegible]
శాఖ పేరు: [illegible]	
130562007793	నర్రెడ్డి అరుణ్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162007040	రాజమండ్రి ముకుంద ప్రియ
శాఖ పేరు: [illegible]	
197962013053	[illegible]
శాఖ పేరు: విజయవాడ - మొగల్రాజపురం	
783062000096	తాడేపల్లి వెంకట ప్రభాకర్
శాఖ పేరు: విజయవాడ - ఏలూరు రోడ్	
180362002864	నందిని చౌదరి యలమంచిలి
శాఖ పేరు: విజయవాడ - వన్‌టౌన్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
030362006195	[illegible]
శాఖ పేరు: విశాఖపట్నం - అక్కయ్యపాలెం	
241162000875	యుగెంధ్రేశ్వర్ కుదుపూడి
241162000877	యుగెంధ్రేశ్వర్ కుదుపూడి
241162001062	శ్రీనివాస శర్మ పేరి
శాఖ పేరు: విజయనగరం	
070262006455	దుప్పాడ సాయి రవి తేజ
శాఖ పేరు: [illegible]	
307262002725	గట్టెం వెంకట రమణ
శాఖ పేరు: గద్వాల్	
092062015948	జక్కిరెడ్డి బాల్ నర్సింహులు
శాఖ పేరు: [illegible]	
752562001905	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631262037091	గంగిరెడ్డి శివ శంకర రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-సంజీవరెడ్డి నగర్	
007562020737	బలరామ్ శివ క్రిష్ణ
007562020743	బలరామ్ శివ క్రిష్ణ
శాఖ పేరు: హైదరాబాద్ - సుచిత్ర క్రాస్ రోడ్స్	
384562002128	[illegible]
శాఖ పేరు: జడ్చర్ల, ఆంధ్రప్రదేశ్	
351462009834	[illegible] గోపాల్
శాఖ పేరు: [illegible]	
108562012352	బసంత శివ్ శంకర్ రావ్
శాఖ పేరు: జగిత్యాల	
280862007694	మంతెన శంకరమ్మ
శాఖ పేరు: జనగాం	
070362017588	[illegible]
శాఖ పేరు: [illegible]	
222262000449	[illegible]
222262001746	[illegible] బాలరాజు
శాఖ పేరు: [illegible]	
775562000898	[illegible]
శాఖ పేరు: కూకట్‌పల్లి - నిజాంపేట్	
180562003707	బాదం సాయి ప్రతాప్
శాఖ పేరు: నల్గొండ	
059962009791	సిలిగిరెడ్డి సంధ్య
శాఖ పేరు: [illegible]	
321762000344	కొతపోతుల వెంకట శివ ప్రసాద్
శాఖ పేరు: [illegible]	
379962004893	[illegible]
శాఖ పేరు: [illegible]	
426662001422	[illegible]
శాఖ పేరు: [illegible]	
794862000096	బొంతు సంజీవరావ్
శాఖ పేరు: ఉప్పల్	
222362000553	[illegible]
శాఖ పేరు: [illegible]	
222462000988	[illegible]
222462001224	ఎమ్‌డి సుందర్ షకీర్
శాఖ పేరు: వనపర్తి	
131162024231	గుండు రవికుమార్

తేది: 13.06.2025
ప్రదేశము: అనకాపల్లి, అనంతపురము, అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణ, కర్నూలు, నంద్యాల, ఎన్‌టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, వై.యస్.ఆర్. అనంతపూర్, సిసికుంట, చిలకలూరిపేట, గద్వాల్, హైదరాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ, నెల్లూరు, వైజాగ్, వనపర్తి, వరంగల్.

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున





'అన్నీ అనుకూలించాయి. పూత కూడా బాగుంది. దిగుబడులు పెరిగి లాభాలు ఆర్జించవచ్చు.' అని సంబరపడిన మామిడి సాగుదారులపై ప్రకృతి నీళ్లు చల్లింది. ఈ నెల మొదటివారంలో ఈదురు గాలులతో వర్షం కురవడం. ఆ తర్వాత 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో అప్పటికే పక్వానికి వచ్చిన బంగినపల్లి మామిడి ఉక్కపోతకు గురై ఒక్కసారిగా పంట చేతి కొచ్చింది. బయట వ్యాపారుల జాడలేక స్థానికంగా జాతీయ రాహదారిపై పండ్లు దుకాణాల్లో, ఉలవపాడు పండు మామిడి మార్కెట్ వద్ద ట్రేలలో పెట్టి రూ.250 చొప్పున అమ్ముకునే పరిస్థితి దాపురించింది. పైగా కాయలో తెల్లని పురుగు ఏర్పడటంతో కొద్దిపాటి వ్యాపారులు కూడా మొహం చాటేశారు. ఇది చాలదన్నట్టు ఇక్కడ నుంచి ఎగుమతులు లేకపోవడంతో బెంగళూరు రకం మామిడి చెట్లకే పరిమితమై పండి రాలిపోతున్నాయి.

6

'బంగినపల్లి' బెంగ!

మామిడిపై ప్రతికూల వాతావరణ ప్రభావం

ధర లేక చెట్లకే కాయలను వదిలేస్తున్న రైతులు




ఎగుమతుల కోసం మామిడి కాయలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

'సోమశిల'లో తగ్గుతున్న నీటి నిల్వ

నీటి సంరక్షణపై చర్యలు అనివార్యం

అనంతసాగరం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : సోమశిల జలాశయంలో నీటినిల్వ రోజురోజుకు తగ్గుముఖం పడుతోంది. రెండవ పంట కింద డెల్టా, నాన్‌డెల్టాకు కొన్ని రోజులుగా నీరు సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే. కాగా కొన్ని చోట్ల ఇంకా వ్యవసాయ పనులు ఊపందుకోలేదు. ఈక్రమంలో సాగునీరు వృథా అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించి నీటి సంరక్షణపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉండగా ఆ దిశగా చర్యలు కనిపించడం లేదు. మరోవైపు ఎండ తీవ్రత వల్ల గడిచిన కొంతకాలంగా ప్రాజెక్టులో నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది. ఉష్ణోగ్రతను బట్టి సగటున 150 నుంచి 250 క్యూసెక్కుల ఆవిరి అవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఇక డెల్టా, నాన్‌డెల్టా, ఆవిరి మొత్తం కలిపి సుమారు అర టీఎంసీ నీరు ఖర్చవుతుంది. ఈ క్రమంలో చివరి ఆయకట్టు నీరిచ్చి పంట చేతికందాలంటే నీటి సంరక్షణ పాటించాల్సిన అవసరం వుంది. కాగా, ప్రస్తుతం ఇన్‌ఫ్లో 101 క్యూసెక్కుల నీరు వస్తుండగా 39.055 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పెన్నాడెల్టాకు 3,850, ఉత్తర కాలువకు 300, దక్షిణ కాలువకు 350 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.



సోమశిల జలాశయంలో నీరు

'తల్లికి వందనం' నగదు నేడు జమ

జిల్లాలో 2,48,176 మంది విద్యార్థులకు లబ్ధి

నెల్లూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): తల్లులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న శుభ ఘడియలు రానే వచ్చాయి. ఇచ్చిన మాట ప్రకారం విద్యాసంవత్సరం మొదటి రోజే కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకం అమలు చేసింది. ఉదయం ఈ పథకానికి సంబంధించిన జీఓ విడుదల చేయగా సాయంత్రం బ్యాంకులకు డబ్బులు పంపారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రంలోపు తల్లుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కానుంది. ఇంట్లో ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుకునే పిల్లలు ఎంత మంది ఉంటే అంత మందికి ఈ పథకం కింద ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున జమ కానుంది.

● భారీగా లబ్ధిదారుల సంఖ్య

ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి విద్యా సాయం అందిస్తామని ఎన్నికలకు ముందు కూటమి నేతలు హామీ ఇచ్చారు. ఆ ప్రకారం లబ్ధిదారుల సంఖ్య గతానికంటే చాలా ఎక్కువగా పెరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో జిల్లాలో 1.9 లక్షల మంది పిల్లలకు అమ్మఒడి కింద సాయం అందజేశారు. ఇప్పుడు ఆ సంఖ్య 2,48,176 చేరింది. తల్లుల సంఖ్య 1,62,975గా గుర్తించారు. శుక్రవారం ఈ తల్లుల ఖాతాలో నగదు జమ కానుంది. ఇప్పుడు ప్రకటించిన లబ్ధిదారుల సంఖ్య 2వ తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరానికి చెందిన విద్యార్థులు మాత్రమే. ఒకటవ తరగతి, ఇంటర్ 2వ సంవత్సరానికి చెందిన విద్యార్థులకు అడ్మిషన్లు పూర్తయ్యాక తరువాత ఇస్తారు. వీటిని కలుపుకుంటే లబ్ధిదారుల సంఖ్య మరింత పెరగనుంది.



కందుకూరులో విజయోత్సవ ర్యాలీ

ఊరూరా సంబరాలు

ఏడాది పాలనపై తమ్ముళ్లలో ఆనందం

నెల్లూరురూరల్, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పాలన పూర్తయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు జిల్లావ్యాప్తంగా సంబరాలు జరుపుకున్నాయి. టీడీపీ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో బాణసంచా కాల్చి, కేకులు కట్ చేసి, అందరికీ పంచిపెట్టారు. నెల్లూరులోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యేలు ప్రశాంతిరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు కార్యకర్తల నడుమ భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరాక అటు అభివృద్ధి, ఇటు సంక్షేమం పరుగులుపెడుతున్నాయని అన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్ర ఆర్థిక స్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏడాది క్రితం సీఎంగా చంద్రబాబు అధికారాన్ని తీసుకునే సమయానికి రాష్ట్ర పరిస్థితి అయోమయంగా ఉందని, తన అపారమైన అనుభవంతో ఒక్కొక్కటిగా గాడినపెడుతూ వస్తున్నారని చెప్పారు. అనంతరం విజయోత్సవ సంబరాలు నిర్వహించి ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, రూప్‌కుమార్, రాజానాయుడు, జలదంకి సుధాకర్, సాబీర్‌ఖాన్, అచ్యుత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కావలిలో నాయకుల మధ్య కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎంపీ వేమిరెడ్డి పక్కన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తదితరులు



మర్రిపాడులో బాణసంచా పేలుళ్లు

రోడ్లు బాగు చేయండి

జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో సభ్యులు

నెల్లూరు (జడ్పీ), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : 'గతంలో టెండర్లు పిలిచిన రోడ్ల పనులు ప్రారంభం కాలేదు. కూటమి ప్రభుత్వం రాగానే టెండర్లను ఆపివేశారు. ఆ రోడ్లు అధ్వానంగా తయారై ఉన్నాయి. వాటికి వెంటనే టెండర్లను పిలిచి రోడ్లను బాగుచేయండి.' అని జిల్లా పరిషత్ సభ్యులు విన్నవించారు. జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన గురువారం జడ్పీ కార్యాలయంలో జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా మర్రిపాడు, కలువాయి, కావలి, వింజమూరు జడ్పీటీసీ సభ్యులు సుధాకర్‌రెడ్డి, అనీల్‌రెడ్డి, రాఘవులు, బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గతంలో టెండర్లు పిలిచిన రోడ్లకు మళ్ళీ టెండర్లు పిలిచి, పనులు ప్రారంభించాలన్నారు. మర్రిపాడు జడ్పీటీసీ సభ్యుడు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి, పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేసి కాంట్రాక్టర్లను ఆదుకోవాలన్నారు. దీనిపై జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గతంలో పనులు చేయాలంటే కాంట్రాక్టర్లు పోటీపడేవారని, బిల్లులు రాకపోతుండడంతో పనులంటే భయపడే పరిస్థితి వచ్చిందన్నారు. సమావేశానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హాజరుకాపోవడంతో సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. వేసవిలో తాగునీటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నా తాము సమస్యలు చెప్పి ప్రయోజనమేముందని సభ్యులు సుధాకర్‌రెడ్డి, అనీల్‌కుమార్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో సమావేశానికి హాజరైన ఈఈ సమాధానమిస్తూ విజయవాడలో సమావేశం ఉన్నందున, కలెక్టర్ సూచనల మేరకు ఎస్ఈ అక్కడికి వెళ్లారని, అందుకే రాలేకపోయారని తెలిపారు. దీంతో చైర్‌పర్సన్ మాట్లాడుతూ వచ్చే సమావేశానికి ఖచ్చితంగా హాజరుకావాలని చెప్పారు. అనంతరం పారిశుధ్యం, హౌసింగ్, విద్య, వైద్యం, స్త్రీ, శిశు, సంక్షేమం, సాంఘిక సంక్షేమ శాఖలపై చర్చించారు.



జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న చైర్మపర్సన్ అరుణమ్మ తదితరులు

● ఆ ఏఈపై చర్యలు తీసుకోరా!

నెల్లూరు రూరల్ మండలంలో ప్రొటోకాల్ ఉల్లంఘనపై పంచాయతీరాజ్ ఏఈపై చర్య తీసుకోవాలని గత జడ్పీ సమావేశంలో తాను ఫిర్యాదు చేసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని చైర్‌పర్సన్ అరుణమ్మ అధికారులను ప్రశ్నించారు. ఏఈ నుంచి వివరణ తీసుకుని కలెక్టర్‌కు పంపుతున్నామని ఈఈ సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి సీఈవో మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

ఫలితాల్లో 13వ స్థానం

● జిల్లాలో 77.55 శాతం ఉత్తీర్ణత

నెల్లూరు (విద్య), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా 77.55 శాతం ఉత్తీర్ణతతో 13వ స్థానంలో నిలిచింది. మే 19 నుంచి 28వ తేదీ వరకు ఈ పరీక్షలు జరగ్గా, వేగవంతంగా మూల్యాంకనం పూర్తిచేసి గురువారం ఫలితాలను విడుదల చేశారు. జిల్లాలో 4690 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, 3,637 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 2,040 మంది బాలురు (74.97 శాతం), 1597 మంది బాలికలు (81.11 శాతం) ఉన్నారు. గత ఏడాది కూడా ఫలితాల్లో 13వ స్థానం సాధించడం గమనార్హం. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు త్వరలోనే ప్రొవిజనల్ సర్టిఫికెట్లు అందచేస్తామని, ఇంటర్‌లో చేరేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని విద్యాశాఖ అధికారులు తెలిపారు. 4 రోజుల తర్వాత అధికారిక వెబ్‌సైట్ www.bse.ap.gov.inలో అందుబాటులో ఉంచుతారన్నారు.

● రీకౌంటింగ్ కోసం..

పదోతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు ఈ నెల 19వతేదీ లోపల రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ బాలాజీరావు తెలిపారు. ఒక్కో సబ్జెక్టుకు రూ.500లను సీఎఫ్ఎంఎస్ చలానా ద్వారా చెల్లించాలని పేర్కొన్నారు. అలాగే రీవెరిఫికేషన్ ద్వారా జవాబు పత్రం నకలు కావాల్సినవారు సీఎఫ్ఎంఎస్ ద్వారా వెయ్యి రూపాయలు చలానా రూపంలో చెల్లించాలని తెలిపారు. రీ వెరిఫికేషన్ ద్వారా జవాబు పత్రం కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తిరిగి రీకౌంటింగ్ కోసం విడిగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

నేడు కాకాణి బెయిల్‌పై విచారణ

నెల్లూరు (లీగల్), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ, ఎస్టీ, అక్రమ మైనింగ్, పేలుడు పదార్థాల నిషేధచట్టం కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం వాదనలు జరగనున్నాయి. బెయిల్‌కు సంబంధించి గురువారం విచారణ జరగాల్సి ఉండగా, ఎస్సీ ఎస్టీ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి సెలవులో ఉన్నారు. దీంతో శుక్రవారం జడ్జి బాధ్యతలు చేపట్టనుండటంతో విచారణ జరగనుంది.

జిల్లాలో 7,184 చోట్ల

14న యోగా ప్రదర్శనలు

నెల్లూరు (విద్య), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గుర్తించిన 7,184 ప్రదేశాల్లో ఈ నెల 14వ తేదీన యోగా ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు. గురువారం జిల్లా అధికారులతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజలను భాగస్వాములను చేసి యోగా ప్రదర్శనలు చేపట్టి ఫొటోలను యోగా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఇందులోభాగంగా కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9.30 గటలకు యోగాపై పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆసక్తి కలిగిన వారు ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. విజేతలు విజయవాడలో జరిగే రాష్ట్ర యోగా పోటీల్లో పాల్గొని విజయం సాధిస్తే ప్రభుత్వం లక్ష రూపాయల నగదు అందచేస్తుందని తెలిపారు.

మోగిన బడిగంటలు

● పునఃప్రారంభమైన పాఠశాలలు

● అసౌకర్యాల నడుమే తరగతుల ప్రారంభం



పిల్లలను స్కూలుకు తీసుకెళుతున్న ఓ తండ్రి



విద్యార్థినికి విద్యార్థి మిత్ర కిట్‌లను పంపిణీ చేస్తున్న సమగ్రశిక్ష అధికారులు


నెల్లూరు(విద్య), జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : సుదీర్ఘ విరామం తర్వాత పాఠశాలల తలుపులు తెరుచుకున్నాయి. వేసవిలో ఆటపాటలతో ఎంజాయ్ చేసిన విద్యార్థులు బడిబాట పట్టారు. తొలిరోజు తరగతులు నామమాత్రంగా కొనసాగాయి. జిల్లాలో 4,486 పాఠశాలలు ఉండగా 3,96,729 మంది విద్యార్థులు చదువుతున్నారు. తొలిరోజున దాదాపు 80 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గదులన్నీ దుమ్మూ, ధూళితో అపరిశుభ్రంగా కనిపించాయి. స్వీపర్లు లేకపోవడతో విద్యార్థులు, ఉపాధ్యాయులే శుభ్రపరిచారు. అనంతరం నిర్వహించిన స్వాగతోత్సవాల్లో విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేశారు. నూతనంగా పాఠశాలల్లో చేరే విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించారు. విద్యాశాఖ లెక్కల ప్రకారం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్ఎంలు, టీచర్లు కలిపి 7వేల మంది, 90వేల మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. కాగా, అత్యధిక పాఠశాలల్లో నాడు-నేడు (తాజాగా మనబడి-మనభవిష్యత్) పనులు జరుగుతుండడంతో పాఠశాల వాతావరణం అంతా గందరగోళంగా ఉంది. మరికొన్ని పాఠశాలల్లో అయితే పాత గదుల్లోనే తరగతులు పూర్తి చేశారు. ఉపాధ్యాయ బదిలీలు జరగడంతో బదిలీ అయిన ఉపాధ్యాయులు కొత్త పాఠశాలలకు వెళ్లగా ఇంకా ఉత్తర్వులు రాని ఉపాధ్యాయులు మాత్రం పలు పాఠశాలల్లో గైర్హాజరయ్యారు.

● 'ప్రైవేట్'లో అడ్మిషన్ల హడావుడి

జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో తొలిరోజు అడ్మిషన్ల హడావుడి కనిపించింది. విద్యార్థులను ఆయా పాఠశాలల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు ఫీజులు చెల్లిస్తూ, పుస్తకాలు కొనుగోలు చేస్తూ కనిపించారు. తొలిరోజు కావడం, నాలుగురోజుల పాటు ఒంటిపూట బడులు నిర్వహిస్తుండడంతో విద్యార్థులకు తరగతుల నిర్వహణ లేకుండా కేవలం పరిచయ కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలకు తొలిసారి వెళ్లే విద్యార్థులు మారాం చేస్తూ కనిపించారు.

● 2,613 పాఠశాలల్లో విద్యార్థి మిత్ర

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థిమిత్ర పథకంలో భాగంగా జిల్లాలోని 2,613 పాఠశాలల్లో తొలివిడతగా ప్రతి విద్యార్థి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు, పిక్టోరియల్ డిక్షనరీలు పంపిణీ చేసినట్లు సమగ్రశిక్ష ఏపీసీ డి.వెంకటసుబ్బయ్య తెలిపారు. నగరంలోని దర్గామిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.సుధీర్‌బాబు, సీఎంఓ కె.పెంచలయ్య, ఏపీఓ ప్రసాద్, ఎంఈఓ మురళీధర్, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



లింగసముద్రం : వెంగళాపురంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలలకు సామూహిక అక్షరాభ్యాసం





భోజన విరామ సమయంలో తన కుమార్తెకు గోరుముద్దలు పెడుతున్న ఓ తల్లి

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పాద్ర రోడ్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **జూన్ 23, 2025**న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / ఇ-వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అనంతపూర్ - బళ్లారి రోడ్	
460462000235	[illegible]
శాఖ పేరు: [illegible]	
067762014443	[illegible]
067762015876	[illegible]
శాఖ పేరు: [illegible]	
307162001777	ఏనుగుపల్లి మరియమ్మ
శాఖ పేరు: బొమ్మయ్యగారి పల్లి	
284462000477	ఆర్ వెంకటరమణారెడ్డి
శాఖ పేరు: కడప	
067462014218	నారాయణ రెడ్డి అంద్నూరు
శాఖ పేరు: [illegible]	
782962000255	[illegible]
782962000353	వీరంరెడ్డి మల్లికార్జునరెడ్డి
శాఖ పేరు: [illegible]	
794962000134	మాదిగ రాజశేఖర్
794962000335	రాగిమను కమలాకర్
శాఖ పేరు: గుడివాడ	
061162006905	[illegible] పాములరావ్
శాఖ పేరు: గుంటూరు	
630762031468	ఉప్పు అరుణ కుమారి
శాఖ పేరు: గుంటూరు - [illegible]	
664962602496	పవన్ కళ్యాణ్ రాగిడి
శాఖ పేరు: ఐ.ఎస్. జగన్నాథపురం	
286662000248	సుందర అప్పన్న
శాఖ పేరు: [illegible]	
307462000455	[illegible]
307462001253	[illegible] వెంకటరెడ్డి
307462001224	[illegible] చిన్న అంజమ్మ
శాఖ పేరు: కదిరి	
395462003510	పఠాన్ గఫూర్ ఖాన్
395462004242	బి చిన్న బాబునాయక్
శాఖ పేరు: కాకినాడ - సర్పవరం	
247762001905	[illegible] రమేష్ కుమార్
శాఖ పేరు: [illegible]	
069862016912	ముంగర ఎర్ర నాగయ్య
శాఖ పేరు: [illegible]	
752462000986	[illegible] రామకృష్ణ
శాఖ పేరు: [illegible]	
377962002576	[illegible] కాంతమ్మ
శాఖ పేరు: [illegible]	
756762002010	[illegible] రమేష్
శాఖ పేరు: మాచర్ల, ఆంధ్రప్రదేశ్	
377062003538	[illegible] అశోక్
శాఖ పేరు: [illegible]	
067362036480	[illegible] గౌతం రెడ్డి

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
307562000730	[illegible]
శాఖ పేరు: [illegible]	
788962000112	రాజశేఖర్ జక్కం
శాఖ పేరు: నాయుడుపేట	
069462012198	[illegible]
069462012200	[illegible]
069462012204	అందాలమాల విజయమ్మ
శాఖ పేరు: నంద్యాల	
068862010659	[illegible]
068862014404	[illegible] వెంకట స్వామి
శాఖ పేరు: నరసన్నపేట	
751962000718	[illegible]
శాఖ పేరు: [illegible]	
400262004498	బట్ట గంగ గణేష్
400262004533	బట్ట గంగ గణేష్
శాఖ పేరు: నెల్లూరు - స్టోన్ హౌస్ పేట్	
789062000184	గల్లా నాగేశ్వర రావు
శాఖ పేరు: [illegible]	
069962011687	కేశవరావ్ మురిపింటి
శాఖ పేరు: [illegible]	
306562001347	[illegible]
శాఖ పేరు: [illegible]	
070162016983	[illegible]
శాఖ పేరు: [illegible]	
285862000543	[illegible] లక్ష్మిరెడ్డి
శాఖ పేరు: పిఠాపురం	
400862004053	[illegible] వీర నాగమణి
400862004058	[illegible]
శాఖ పేరు: [illegible]	
204662000682	పాలగిరి సద్దాం హుసేన్
శాఖ పేరు: [illegible]	
430662002327	[illegible]
శాఖ పేరు: [illegible]	
067662008487	[illegible]
శాఖ పేరు: [illegible]	
400162004333	గుర్రం రాంబాబు
శాఖ పేరు: [illegible]	
285362000577	[illegible] నాగేశ్వరరావు
శాఖ పేరు: [illegible]	
253062001256	[illegible]
శాఖ పేరు: [illegible]	
130562007793	[illegible] అరుణ్ కుమార్ రెడ్డి
శాఖ పేరు: తెనాలి	
253162007040	రాజమండ్రి ముకుంద ప్రియ
శాఖ పేరు: [illegible]	
197962013053	[illegible]
శాఖ పేరు: విజయవాడ - మొగల్రాజపురం	
783062000096	[illegible] వెంకట ప్రభాకర్
శాఖ పేరు: విజయవాడ - ఏలూరు రోడ్	
180362002864	నందిని చౌదరి యలమంచిలి
శాఖ పేరు: విజయవాడ - పటమట	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
030362006195	[illegible]
శాఖ పేరు: విశాఖపట్నం - అక్కయ్యపాలెం	
241162000875	యుగంధ్రేశ్వర్ కుదుపూడి
241162000877	యుగంధ్రేశ్వర్ కుదుపూడి
241162001062	శ్రీనివాస శర్మ పేరి
శాఖ పేరు: విజయనగరం	
070262006455	[illegible] సాయి రవి తేజ
శాఖ పేరు: [illegible]	
307262002725	[illegible] వెంకట రమణ
శాఖ పేరు: గద్వాల్	
092062015948	[illegible] బాల నర్సింహులు
శాఖ పేరు: [illegible]	
752562001905	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్ - కూకట్‌పల్లి	
631262037091	గంగిరెడ్డి శివ శంకర రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-సంజీవరెడ్డి నగర్	
007562020737	బల్‌రామ్ శివ క్రిష్ణ
007562020743	బల్‌రామ్ శివ క్రిష్ణ
శాఖ పేరు: హైదరాబాద్ - సుచిత్ర క్రాస్ రోడ్స్	
384562002128	[illegible]
శాఖ పేరు: జడ్చర్ల, ఆంధ్రప్రదేశ్	
351462009834	[illegible] గోపాల్
శాఖ పేరు: [illegible]	
108562012352	బసంత శివ శంకర్ రావ్
శాఖ పేరు: జగిత్యాల	
280862007694	మంతెన శంకరమ్మ
శాఖ పేరు: జనగాం	
070362017588	[illegible]
శాఖ పేరు: [illegible]	
222262000449	[illegible]
222262001746	[illegible]
శాఖ పేరు: [illegible]	
775562000898	[illegible]
శాఖ పేరు: కూకట్‌పల్లి - నిజాంపేట్	
180562003707	బాదం సాయి ప్రతాప్
శాఖ పేరు: నల్గొండ	
059962009791	సిరిగిరెడ్డి సంధ్య
శాఖ పేరు: [illegible]	
321762000344	కొతపోతుల వెంకట శివ ప్రసాద్
శాఖ పేరు: [illegible]	
379962004893	[illegible]
శాఖ పేరు: [illegible]	
426662001422	[illegible] కుమార్ ఆర్
శాఖ పేరు: [illegible]	
794862000096	[illegible] సంజీవరావ్
శాఖ పేరు: [illegible]	
222362000553	[illegible]
శాఖ పేరు: [illegible]	
222462000988	[illegible]
222462001224	ఎమ్‌డి సుందర్ షకీర్
శాఖ పేరు: వనపర్తి	
131162024231	గుండు రవికుమార్

తేదీ: 13.06.2025

ప్రదేశము: అనకాపల్లి, అనంతపురము, అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, గుంటూరు, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణ, కర్నూలు, నంద్యాల, ఎన్‌టిఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, విజయనగరం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్య సాయి, శ్రీకాకుళం, తిరుపతి, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, వై.యస్.ఆర్. అనంతపూర్, సికింద్రాబాద్, చిలకలూరిపేట, గద్వాల్, హైదరాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ, నెల్లూరు, వైజాగ్, వనపర్తి, వరంగల్.

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	124
స్కిన్ చికెన్	220
స్కిన్‌లెస్	246

కోడిగుడ్ల ధర (100): 550

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)	
ఒక గ్రాము ధర	రూ.9373
వెండి కిలో ధర	రూ. 107700
వెండి ఒక గ్రాము	రూ.110.70

అసైన్‌మెంట్ భూములకు హద్దుల ఏర్పాటు

దగదర్తి (బిట్రగుంట), జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పేదప్రజలకు పంపిణీ చేసిన అసైన్‌మెంట్ భూములకు త్వరలో హద్దులు ఏర్పాటు చేస్తామని తహసీల్దారు కృష్ణ అన్నారు. దగదర్తి మండలం వెలుపోడులో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నేత పమిడి రవికుమార్‌చౌదరి మాట్లాడుతూ భూపంపిణీ, పట్టాలు అందచేసి కొన్నేళ్లు అవుతున్నా, హద్దులు చూపకపోవడంతో గ్రామాల్లో నిత్యం గొడవలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జే. శ్రీహరినాయుడు, హనుమంతరావు, చల్లా శ్రీహరి, దాసరి శ్రీనివాసులు, బొట్టామల్లి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

ఘనంగా అచ్యుతస్వామి కల్యాణం



స్వామివారి కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు.

కలువాయి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుల్లూరులో శ్రీదేవి, భూదేవి సమేత అచ్యుతస్వామి కల్యాణం గురువారం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి బ్రహోత్సవాల్లో భాగంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం చేశారు.

ఆత్మారాముడి రథోత్సవం

సంగం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్నారెడ్డిపాళెంలో జరుగుతున్న ఆత్మారామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి రథోత్సవం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా రథాన్ని సుందరంగా అలంకరించి సీతాదేవి, లక్ష్మణ సమేత ఆత్మారాముడిని రథంలోకి చేర్చారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

గుర్తు తెలియని కారు స్వాధీనం

మర్రిపాడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాట, సింగణపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న గుర్తుతెలియని ఓ కారును గురువారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీఆర్‌వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారును స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు మర్రిపాడు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. నెల్లూరు నుండి జాగిలాన్ని పిలిపించి చూసినా చుట్టుపక్కల ఎటువంటి ఆధారాలు దొరకలేదన్నారు.

విమాన ప్రమాదంలో మృతులకు ఘన నివాళులు

వింజమూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు స్థానిక కూటమి నేతలు ఘన నివాళులర్పించారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సంబరాలు రద్దు చేసుకోవాలని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు స్థానిక ప్రధాన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని 8 మండలాల కూటమి నేతలు మృతిచెందిన వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్, పోలీస్ హౌసింగ్ సొసైటీ మాజీ మెట్టుకూరి చిరంజీవిరెడ్డి,పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ కదిరి రంగారావు, కన్వీనర్లు సీహెచ్ బయన్న, మధుమోహన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

లింగసముద్రం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంగళాపురం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఐసీడీఎస్ లింగసముద్రం సెక్టార్ సూపర్‌వైజర్ ఏ రాదాదేవి ఆధ్వర్యంలో చిన్నారులకు వారి తల్లులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పద్మకుమారి, సులోచన, బుజ్జమ్మ పాల్గొన్నారు.

18న మున్సిపల్ గదుల వేలం

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో ఖాళీగా ఉన్న గదులను నెలవారీ అద్దెప్రాతిపదికన లీజుకు ఇచ్చేందుకు ఈనెల 18న ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కే. అనూష ఒక ప్రకటనలో తెలిపారు. ఔత్సాహికులు వేలంలో పాల్గొనాలని ఆమె తెలిపారు.

వ్యవసాయాధికారికి సన్మానం

కలిగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న మునునూరు సురేష్‌బాబు గురువారం ఏఎస్‌పేట బదిలీ అయ్యారు. ఇక్కడ ఏవోగా జహీర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా సురేష్ బాబును రైతు సేవాకేంద్రాల సిబ్బంది స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఏవోలు వెంకటేశ్వర్లు, కొండలరావు, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొండాపురం, జూన్12(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాయిపేటకి చెందిన పీ. మహేష్ పార్లపల్లి సచివాలయంలో జేఎల్‌ఎంగా పనిచేస్తూ ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై రెండు చేతులు పోగొట్టుకున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు గురువారం మహేష్ కుటుంబాన్ని పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. ఆయన కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే సాయిపేట టీడీపీ యూనిట్ ఇన్‌చార్జ్ వల్లూరు వెంకటేశ్వర్లు తల్లి నాగమ్మ ఉత్తరక్రియల్లో పాల్గొని, చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు చెరుకూరి వెంకటాద్రి, జాగర్లమూడి రామారావు, ఇర్ల మహేష్, కరేటి మాధవ, గంటా అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

కావలిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి,జూన్12(ఆంధ్రజ్యోతి): కావలి నియోజ కవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎ మ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయి న సందర్భంగా గురువారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కూటమి నేతలు భారీ కేక్ కట్‌చేసి సంభరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో కూడా కావలి అభివృద్ధి చెందుతూ రెండో పంట సాగు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ వీ. పట్టాభిరామిరెడ్డి, టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్, మలిశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతి బాబూరావు, మన్నవ రవిచంద్ర, పోట్లూరు శ్రీనివాసులు, కండ్లగుంట మధుబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

● **అల్లూరు** : ఏడాది సుపరిపాలనకు బహుమతిగా తల్లికి వంద నం పథకాన్ని ప్రవేశ పెట్టడం శుభపరిణామమని సోమశిల ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ అన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా అల్లూరు టీడీపీ కార్యాలయంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ముందుగా కేక్ కట్‌చేసి నాయకులు, కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు పలగాటి శ్రీనివాసులు రెడ్డి, బండి శ్రీనివాసులురెడ్డి, నీలపరెడ్డి హరీష్‌రెడ్డి, కృష్ణచైతన్య, మేడా కృష్ణారెడ్డి, అరగల రమణయ్య, తోట శ్రీహరి తదిత రులు పాల్గొన్నారు.



అల్లూరులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులురెడ్డి తదితరులు

● **జలదంకి** : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా మండలం టీడీపీ ఆధ్వర్యంలో జలదంకి పార్టీ కార్యాలయంలో గురువారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌ను మండల టీడీపీ అధ్యక్షుడు పీ.మదుమోహన్‌రెడ్డి కట్ చేసి నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌రెడ్డి, రఘు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● **బిట్రగుంట** : కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తి అయిన సందర్భంగా బోగోలు మండల టీడీపీ కా ర్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో గురువారం కేక్‌కట్ చేసి సం బరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తె లుగు తమ్ముళ్లు ఎల్.సుధీర్‌బాబు, కే.వెంకారెడ్డి, కే.రఘురామ్‌నాయుడు, ఎం.వెంకటేశ్వర్లు, బీ.ప్రభాకర్, ఎల్.మాధవరావు, సుబ్బారెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

● **కందుకూరు** : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తిచే సుకున్న సందర్భంగా గురువారం ఉదయం కం దుకూరులో వేడుకలు నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కేకు కట్‌చేసి, పార్టీ ఆఫీసు నుంచి ఎన్టీఆర్ విగ్రహం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కా ర్యకర్తలతో పాటు మహిళలు పెద్దసంఖ్యలో పా ల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దా మా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పిడికిటి వెంక టేశ్వర్లు, మాదాల లక్ష్మీనరసింహ్మం, జనిగర్ల నాగరాజు, రాచగర్ల సుబ్బారావు పాల్గొన్నారు.

యోగాంధ్రలో కలిగిరి వాసుల ప్రతిభ



పేరిశెట్టి జితేంద్ర,ఎం బాలరిషికేశ్వర్, కోట అనిల్‌కుమార్‌రెడ్డి

కలిగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయిలో జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో కలిగిరి వాసులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఎంపీడీవో ప్రత్యూష గురువారం తెలిపారు. మండలంలోని సిద్ధనకొండూరుకి చెందిన ఇంటర్ విద్యార్థి పేరిశెట్టి జితేంద్ర(శ్లోకం విభాగం), 9వతరగతి చదువుతున్న ఎం బాల రిషికేశ్వర్(వ్యాసరచన విభాగం), అనంతపురం గ్రామ సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ కోట అనిల్ కుమార్‌రెడ్డి(షార్ట్ ఫిలిం షూటింగ్ విభాగం)లో జిల్లా స్థాయిలో ప్రథమస్థానాల్లో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారని పేర్కొన్నారు. ట్రైనీలుగా వ్యవహరించిన ఎం శ్రీకాంత్, పీ. లలిత కుమారిలతోపాటు ప్రతిభ కనపరిచిన వారికి గ్రామస్థులు, మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

కావలి, జూన్12(ఆంధ్రజ్యోతి): ఖైదీలు జైలు నుంచి విడుదలయ్యాక సత్ప్రవర్తనతో సమాజంలో కలిసి పోయి మంచి జీవితాన్ని గడపాలని వెంగళరావు నగర్ పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మహేష్ తెలిపారు. కావలి సబ్‌జైలు, వెంగళరావునగర్ పీహెచ్‌సీ డాక్టర్ రామ్‌సెంటర్ సంయుక్తంగా గురువారం సబ్‌జైలులో ఖైదీల పరివర్తన, నేరప్రవృత్తి, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ మహేష్ ఖైదీలకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేసారు. సబ్‌జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ డీ. మనోహర్ రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, లోక్‌అదాలత్ సభ్యుడు మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్‌లో భారీగా బదిలీలు

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి. కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్‌లో ఏడీఏ పీ అనసూయతో పాటు నాలుగు మండలాల ఏవోలను బదిలీ చేశారు. ఏడీఏ పీ. అనసూయను వెంకటగిరికి బదిలీ చేయగా ఆమె స్థానంలో ఎవరినీ నియమించలేదు. కందుకూరు ఏవోగా ఉన్న వీ. రామును పొన్నలూరుకు బదిలీచేసి ఆయన స్థానంలో దగదర్తిలో ఉన్న ఎస్కే. అబ్దుల్ రహీంను నియమించారు. కందుకూరు ఏవోగా నియమితులైన అబ్దుల్ రహీం గురువారం బాధ్యతలు స్వీకరించారు. సీఎస్‌పురంలో ఏవోగా పనిచేస్తున్న జీ. మధును కందుకూరు ఏడీఏ కార్యాలయంలో టెక్నికల్ ఏవోగా నియమించారు. వలేటివారిపాలెం ఏవో ఎం. హేమంత్‌ను బాపట్ల జిల్లా అమర్తలూరు ఏవోగా బదిలీచేసి ఆయన స్థానంలో ఎర్రగొండపాలెంలో ఉన్న కేవీ శేషారెడ్డిని వీవీ పాలెం ఏవోగా నియమించారు. ఉలవపాడు ఏవోగా ఉన్న తిరుమలజ్యోతిని సింగరాయకొండకు బదిలీచేసి ఆమె స్థానంలో ఉలవపాడుకు కొండపిలో ఉన్న డీ విజయ్‌కుమార్‌ను నియమించారు. లింగసముద్రం ఏవో ఏ. లింకన్‌ను పామూరుకు బదిలీ చేయగా, ఆయన స్థానంలో ఎవరినీ నియమించలేదు. ఒంగోలు సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌లో ఏవోగా పనిచేస్తున్న పీ. సుమతిని చినపవని వ్యవసాయక్షేత్రం ఏవోగా నియమించారు. కందుకూరు సబ్ డివిజన్‌లో ఒక్క గుడ్లూరు ఏవో మినహా మిగిలిన వారంతా బదిలీలు కాగా లింగసముద్రం ఏవో పోస్టు ఖాళీగా ఉంది.

పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి : సీపీఎం

కావలిటౌన్, జూన్12(ఆంధ్రజ్యోతి) : జీవో నెంబరు 30ప్రకారం పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి పెంచలయ్య కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబరు 30 ప్రకారం పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో నివాసముంటున్న పేదలకు 150గజాల స్థలాన్ని క్రమబద్ధీకరించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో పట్టణంలో ఇచ్చిన సెంటు స్థలం చాలదని, తమ ప్రభుత్వం వస్తే రెండు సెంట్లు స్థలం ఇస్తామన్న టీడీపీ నేతల హామీ అమలుకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం వాటిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నేతలు కృష్ణమోహన్, మధుసూదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్, గ్యారేజీలో పరిశుభ్రత పాటించాలి



గ్యారేజీని పరిశీలిస్తున్న ఈడీ

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్టాండ్, గ్యారేజీలో పరిశుభ్రత పాటించాలని, సిబ్బంది పనితీరు మెరుగుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఈడీ నాగేంద్రప్రసాద్ కోరారు. ఆయన గురువారం కందుకూరు ఆర్టీసీ డిపోను సందర్శించి గ్యారేజీలోని అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. గ్యారేజీలో పరిశుభ్రత కొనసాగించాలని, బస్టాండ్ పరిసరాల్లోను పరిశుభ్రత మెరుగుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పనితీరు ఆధారంగా సిబ్బందికి ప్రోత్సాహకాలు ఇస్తామని, ప్రతిఒక్కరూ పనితీరును మెరుగుపరచుకోవాలని కోరారు. బస్సులు, బస్ స్టేషన్‌లలో కొవిడ్ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో డీఎం ఆర్. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో గురువారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు సంపత్‌కుమార్, పోకూరి కోటయ్య, ఎం. అయ్యప్ప తదితరులు మాట్లాడుతూ చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరమని పేర్కొన్నారు. చిన్న పిల్లలతో పనిచేయిస్తే వారి తల్లిదండ్రులతోపాటు పనిలో పెట్టుకున్నవారూ శిక్షార్హులేనని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జీ. రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

కందుకూరు, జూన్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 11కేవీ ఎల్‌ఐసీ ఫీడర్‌లోని కోవూరు రోడ్డులో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకోసం శుక్రవారం ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్ ఏఈ టీవీ నరసింహం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలోని బలరామయ్యతోట, సాయినగర్, 60 అడుగుల రోడ్డు, ఐఎస్ రావు నగర్, విజయనగర కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఆయన తెలిపారు.

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

గుడ్లూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నవారిని పట్టుకునేందుకు విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు గురువారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. 12 మంది అధికారులు, 59 మంది సిబ్బంది, 31 బృందాలుగా ఏర్పడి, 2291 సర్వీసులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో డీఈఈలు ఏ. శ్రీనివాసరావు, కే. వెంకటేశ్వర్లు, ఏఈ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏడాది కూటమి పాలనలో ప్రగతి పథంలో రాష్ట్రం

● **టీడీపీ శ్రేణుల సంబరాలు**

ఆత్మకూరు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తోందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఆత్మకూరు పట్టణంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు తోడేటి వెంకటయ్య, సుంకర పెంచలచౌదరి, దావా పెంచలరావు, మాదాల మస్తాన్‌నాయుడు, ఈగ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, పొడమేకల పెంచలయ్య, షేక్ మహబూబ్‌బాషా, శివకోటారెడ్డి పాల్గొన్నారు.



ఆత్మకూరులో: కేక్ కట్ చేస్తున్న టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి తదితరులు

● **సంగం:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గండ్లపల్లి శ్రీనివాసులుయాదవ్, కొరిమెర్ల నీటిసంఘం అధ్యక్షుడు షేక్‌బాబు, టీడీపీ నాయకులు మాఘం గిరి, కంచర్ల నరేష్, జనసేన, బీజేపీనేతలు పాల్గొన్నారు.

● **మర్రిపాడు :** స్థానిక బస్టాండ్ సెంటర్, డీసీ పల్లిలో టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కటారి రమణయ్య, చంద్రబాబు, సురేష్, ఆరికట్ల పుల్లయ్య, రవీంద్రరెడ్డి, పాల్గన్నారు.

గండిపాళెం జలాశయ కాలువల పరిశీలన



కాలువను పరిశీలిస్తున్న డీఈ చంద్రమౌళి

ఉదయగిరి, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గండిపాళెం పొన్నెబోయిన చెంచురామయ్య జలాశయ కాలువలను గురువారం జలవనరుల శాఖ డీఈ చంద్ర మౌళి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర స్తుతం జలాశయం నుంచి కాలు వలకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు. రాబోయేది వర్షాల సీజన్ కావడంతో కుడి, ఎడమ ప్రధాన కాలువలతోపాటు డిస్ట్రిబ్యూటరీల మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అందులో భాగంగా కాలువలను పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే జనరేటర్ పనితీరును సైతం పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటల సాగుపై రైతులకు అవగాహన

సంగం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి: స్థానిక ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు ఖరీఫ్ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం అధికారి డాక్టర్ విజయ్‌కుమార్ నాయక్ ఆధునిక వ్యవసాయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. భూసార పరీక్షలు వాటి ఉపయోగాలు, యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై సురేఖదేవి, ప్రసన్న లక్ష్మి రైతులకు వివరించారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి



సింగారెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ షాను

సీతారామపురం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ షాను తల్లిదండ్రులను కోరారు. ఆమె గురువారం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన అంగన్వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంగన్వాడీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు అమ్మఒడి లాంటివని, పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఆటపాటలతో కూడిన విద్యాబోధన అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు అంగన్వాడీ కార్యకర్త పావని, ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

● **చేజర్ల :** ఆత్మకూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

ఆర్మీ కెప్టెన్‌కు సన్మానం



కెప్టెన్‌ను సన్మానిస్తున్న ఆలయ కమిటీ, మాజీ సైనికులు

ఉదయగిరి, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఆర్మీ కెప్టెన్ దారపనేని దినేష్‌ను గురువారం అడవి పేరంటాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సైనికులు ఘనంగా సన్మానించారు. మండలంలోని సర్వరాబాదు గ్రామానికి చెందిన దినేష్ జమ్ముకాశ్మీర్ ఆర్మీలో కెప్టెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో చురుకైన పాత్ర పోషించారు. పేరంటాలమ్మ బ్రహ్మోత్సవాలకు ఆయన హాజరు కావడంతో ఆలయ కమిటీ, మాజీ సైనికులు సన్మానించారు.

జీవనోపాధుల కల్పనపై అవగాహన

సంగం, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): డ్వాక్రా, పొదుపు మహిళల జీవనోపాధుల కల్పన, అభివృద్ధిపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు వీవోఏలు, సీసీలకు గురువారం ఏపీఎం రవిశంకర్‌రెడ్డి అవగాహన కల్పించారు. పొదుపు మహిళలు డ్వాక్రా, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజి వంటి పథకాల ద్వారా రుణాలు పొంది జీవనోపాధుల కల్పన, ఉత్పత్తి, మార్కెట్‌తో ఆదాయం పెంపొందించుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, వీవోఏలు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

ఏఎస్ పేట, జూన్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం హెడ్స్ సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తహసీల్దారు అనిల్‌కుమార్, ఎంపీడీవో ప్రసన్నకుమారి గోడపత్రికను ఆవిష్కరించారు. బాలకార్మిక చట్టాల గురించి వివరించారు.

మామిడీలా!

● పంటపై ప్రతికూల వాతావరణ ప్రభావం

● ఒక్కసారిగా 'బంగినపల్లి' కోతకు ● గతవారం కురిసిన వర్షానికి కాయలో పురుగు



లోకల్ మార్కెట్‌కు తరలించేందుకు రాశిగా పోసిన బంగినపల్లి మామిడి

ఉలవపాడు, జూన్ 12 (ఆంధ్రజ్యోతి) : 'పూత, పిందె, చీడపీడల దశల నుంచి తట్టుకొని నిలబడ్డాము. ఆశించిన రేట్లు రాకపోతాయా! కొంతమే రకైనా లాభాలు పొందకపో తామా!?' అని గంపెడాశ లతో ఎదురు చూస్తున్న మామిడి రైతులను ప్రతికూ ల వాతావరణం నిరాశ పరిచింది. జూన్ మొదటి వారంలో కురిసిన వర్షం 'బంగినపల్లి' ధరను ఒక్కసారి గా తిరోగమనంలోకి నెట్టేసింది. ఉలవపాడుతోపాటు చుట్టుపక్కల మండలాల్లో మామిడి కాపు ఆశించినంత లేకపోయినా కుదిరిన పంటలోనే జూన్‌లో రేట్లు పెరగకపోతాయా అన్నట్లు రైతు ఎదురు చూశాడు. కాపు దండిగా పడిన మరికొందరు రైతులు రూ.లక్షల్లో ఆదాయం చూడబోతున్నామనే అంచనాలతో వారి ముఖంలో ఆనందం వెల్లువిరిసింది. బయట వ్యాపారులు వచ్చే సమయం కావడంతో బంగినపల్లి రేట్లు పెరగ వచ్చని చెట్ల కాపును జాగ్రత్తగా కాపాడుకుంటు వచ్చారు. అయితే జూన్ మొదటి వారంలో ఈదుర గాలులతో కురిసిన వర్షం సాగుదారుల ఆశలపై నీళ్లు చల్లాయి.. రెండు మూడు రోజులు వర్షాలు కురవడం మరుసటి రోజు నుంచే సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో అప్పటికే పక్వానికి వచ్చిన మామిడి ఉక్కపోతకు గురై ఒక్కసారిగా పంట చేతికొచ్చింది. బయట వ్యాపారుల జాడలేకపోవడంతో స్థానికంగా ఉన్న జాతీయ రాహదారిపై పండ్లు దుకాణాల్లో, ఉలవపాడు పండు మామిడి మార్కెట్ వద్ద ట్రేలలో పెట్టి రూ250 చొప్పున అమ్ముకునే పరిస్థితి వచ్చింది. రూ. లక్షల ఆదాయం లేకపోయినా పెట్టుబడి వస్తే చాలనుకునే స్థాయికి ప్రకృతి మామిడి రైతును వెంటాడింది. మళ్లీ వాతావరణంలో మార్పులు వస్తున్నాయి ఉన్నంత వరకు అమ్ముకుని ఈ నెలాఖరులోపు బయటపడాలనే ఆలోచనలో మామిడి రైతులు ఉన్నారు. వాతావరణం అనుకూలంగా ఉంటే జూలైలో కూడా మామిడి వ్యాపారం కొనసాగేది.

● **వర్షానికి ఆశించిన పురుగు**

కాయ పాకానికి వచ్చి చెట్లపై ఊరిస్తున్న సమయంలో కురిసిన వర్షానికి, కాచిన ఎండకు మామిడికి పండు ఈగ బెడద ఏర్పడింది. పైకి కాయ నాణ్యంగా ఉన్నా పండుగా మారగానే లోపల తెల్లని పురుగులు కనిపిస్తున్నాయి. దీంతో ఉలవపాడు పరిసర ప్రాంతంలోని ఆత్మకూరు, మన్నేటికోట, రాజుపాలెం, సుబ్బరాయుడి సత్రం, బద్దపూడి, గుడ్లూరు మండల ప్రాంతంలోని తోటల్లో మామిడిలో పురుగులు ఏర్పడ్డాయి.



చెట్టుపైనే పండిపోతున్న బెంగళూరు మామిడి

● **పడిపోయిన రేట్లు**

వర్షాలకు బంగినపల్లిలో పురుగులు ఏర్పడ్డాయని బయట బేరగాళ్లకు ఉప్పందడంతో చెన్నై, హైదరాబాద్ నుంచి ఎప్పుడూ వచ్చే బడా వ్యాపారులు ఉలవపాడు మామిడి వైపు పెద్దగా మొగ్గు చూపలేదు. హైదరాబాద్, చిత్తూరు మామిడి ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి ఆ ప్రాంతం మామిడి ఉత్పత్తి తగ్గేవరకు బడా వ్యాపారులు ఉలవపాడు పరిసర ప్రాంతం మామిడి వైపు కన్నెత్తి చూడరని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. ప్రస్తుతం టన్ను బంగినపల్లి మామిడి రూ. 30వేలకు లోకల్‌గా అమ్ముతున్నారు. ఈపాటికి బంగినపల్లి మామిడి టన్ను సుమారు రూ.65వేలు పలికేది. బాపట్ల, తెనాలి, గుంటూరు, హైదరాబాద్, చెన్నై నుంచి వ్యాపారులు ఉలవపాడులోనే మకాం వేసేవాళ్లు. అలాంటిది ఇటువైపు కన్నెత్తి చూడక కొంతమంది రైతులు చెట్లనే కాయలు వదిలేశారు.

● **'బెంగళూరు' రేటు అధ్వానం**

చిత్తూరు, చెన్నై, ముంబాయి జ్యూస్ ఫ్యాక్టరీలకు ఈపాటికి బెంగళూరు మామిడి జోరుగా ఎగుమతులు చేస్తుండేవాళ్లు. అలాంటిది టన్ను రూ. 4వేలకు ఇస్తే ఇచ్చినట్లు లేదంటే అవసరం లేదని జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం కరాఖండిగా చెబుతున్నారని స్థానిక బ్రోకర్లు చెప్పారు. దీంతో ఎగుమతులు లేకపోవడంతో బెంగళూరు మామిడి చెట్లకే పరిమితమై పండి రాలిపోతున్నాయి.